# ప్రభువు సన్నిధిలో నుండి పారిపోతున్న ఒక మనిషి

మనము మన తలలు వంచుకుందాము. ప్రియమైన దేవా, ఈ మధ్యాహ్నం మరొక్కసారి మేమంతా కలసి కూడుకునే ఈ భాగ్యమును కలిగియున్నందుకు మేమెంతగానో ఆనందిస్తున్నాము. మరియు ప్రభువా, మరలా ఇక్కడ, నీ ప్రజల ఎదుట మేము నిలబడి మరియు ఈ ఘడియ కొరకు అత్యంత అవసరమని మేము బలంగా భావించే ఈ వర్తమానమును తీసుకురాడానికి, మా హృదయములు ఈ ఘడియ కొరకు ఎంతగా తృష్ణగొన్నాయో నీకు మాత్రమే తెలుసు. ఇప్పుడు ఈ కొన్ని రోజులను నీవు మాకు కేటాయించావు, మరియు ప్రియమైన దేవా, మాకు మార్గదర్శకత్వము చేయడానికి మరియు మాకు మార్గమును నిర్దేశించడానికి, నీ కనికరముగల హస్తము మాపై ఉండాలని, మేము ప్రార్థిస్తున్నాము. మరియు ప్రభువా, మాకు అవసరమైనవాటిని మాకు అనుగ్రహించుము, ఏలయనగా నిన్ను ఇంకా ఎక్కువగా తెలుసుకోడానికి మా హృదయములు తృష్ణగొంటున్నాయి.

2 తెల్లబారి, పరిపక్వము చెందిన, గొప్ప పంటపొలమును మేము చూస్తున్నాము, మరియు ఆ ధాన్యము ఇప్పుడు గొప్ప నూర్చెడి సమయమునకు సిద్ధమైనదని ఎరిగియున్నాము. ప్రియమైన దేవా, మా చుట్టూ ఉన్న తొక్కలను నీవు ఒలిచివేస్తావని మేము ప్రార్థిస్తున్నాము, ఇప్పుడు, ఈ రాబోయే కొన్ని రోజులు, మేము కుమారునియొక్క సన్నిధిలో పడియుండి మరియు దేవునిరాజ్యమునకై పరిపక్వము చెందుదుము గాక.

3 పాడబోయే ప్రతి పాటను ఆశీర్వదించుము. ప్రభువా, ప్రతి ప్రార్థనను ఆశీర్వదించుము, మరియు ప్రార్థించబడే ప్రతి ప్రార్థనకు జవాబునిమ్ము. తప్పిపోయిన ప్రతియొక్కరిని రక్షించుము. దారి తప్పిపోయినవారిని, తిరిగి జీవముగల దేవుని ఇంటికి, మరియు సహవాసమునకు పిలువుము.

4 దేవా, మా ఆలయములోనికి వచ్చే ప్రతి వ్యాధిగ్రస్థుడిని నీవు స్వస్థపరచాలని, మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, దానిని అనుగ్రహించుము. ఈ కూటముల ముగింపులో మా మధ్య ఒక్క బలహీనుడు కూడా ఉండకుండును గాక.

5 మరియు, ప్రియమైన దేవా, పిదప మా నిమిత్తమైతే, ఈ ఘడియలో సంఘమైయున్నామని, బయటకు-పిలువబడినవారమని చెప్పుకుంటున్న మమ్మల్ని, ఈ కడవరి దినమున ఈ అద్భుతమైన సహవాసంలో పాలుపొందడానికి ప్రపంచవ్యాప్తంగా బబులోను నుండి బయటకు వచ్చినవారిని, దేవా, నీవు ఎంతగానో ఆశీర్వదించాలని, మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, మేము నిజంగా ఆకలితో ఉన్నాము, మరియు మాకు తెలిసినటువంటి, ఈ లోకములోని సమస్త విషయాల నుండి ఖాళీ చేయబడ్డాము. ప్రభువా, మమ్మల్ని సుళువుగా చిక్కులబెట్టు ప్రతి పాపమును ప్రక్కనపెట్టాము, మరియు ఇప్పుడు మా

ముందుంచబడిన ఈ పందెములో, మేము ఓపికతో పరుగెత్తుదుము గాక. తండ్రీ, దానిని అనుగ్రహించుము. మరియు మేము లోపలికి వచ్చినప్పుడు ఉన్నదానికంటే, ఈ కూడిక ముగిసేసరికి మేము మరింత నింపబడినవారిగా, మరింత బలమైనవారిగా, మెరుగైన క్రైస్తవులుగా ఉందుము గాక. సమస్త మహిమ దేవునికే చెల్లునుగాక, ఏలయనగా యేసు నామములో మేము దీనిని అడుగుతున్నాము. ఆమేన్.

6 ఈ రాత్రి, నేను కొంతకాలంగా ఎదురుచూసిన, ఒక గొప్ప భాగ్యము ఇదేనని నేను భావిస్తున్నాను. ఒక రోజు నేను నా భార్యతో చెప్తూ, "ఆలయానికి వెళ్ళుటకు వేచియుంటూ, నాకు చాలా ఉద్రిక్తత కలుగుతున్నది" అని అన్నాను. నాకు--- నాకు ఇతర స్నేహితులు ఉన్నారు, అవును, ప్రపంచవ్యాప్తంగా, నాకు స్నేహితులు ఉన్నారు, అయితే ఇక్కడున్న ఈ ఆలయము విషయంలో ఏదో ఉన్నది.

దేవుడు ఇక్కడ భూమి మీద నాకు జీవమునిచ్చినప్పుడు, నేను ఇక్కడున్న ఈ మట్టిలో నుండే తీయబడ్డాను; మరియు ఆయన ఆలస్యం చేసినట్లైతే, నేను ఇక్కడే ఒకచోట పాతిపెట్టబడతాను, అని నేను అనుకుంటున్నాను. మరి ఆయన వచ్చినప్పుడు, ఆయన నన్ను ఇక్కడే ఒకచోట కనుగొంటాడు.

7 అయితే, నేను జఫర్సన్విల్ గురించి ఆలోచించడం మొదలుపెడితే, ఏదో విషయం ఉందన్నట్లు, అగుపిస్తుంది. మొన్నటి దినమున నాకు చాలా ఒంటరితనంగా అనిపించింది; నేను నా భార్యతో ఇట్లన్నాను, నేను ఇట్లు చెప్పాను, "నాకు బెంగ కలుగుతుంది, మరి దేని గురించి నాకు బెంగగా ఉన్నదో నాకు తెలియదు, అది ఒకవేళ ఆ ప్రజలు నా కొరకు ప్రార్థించడమే కావచ్చును." నేను ఇట్లన్నాను, "సరే, నేను---చేయడానికి నాకు తెలిసిన ఒకేఒక్క పని ఏమిటంటే వెనుకకు వెళ్ళి, మరియు కొద్ది దినాలు కూడికలు ఏర్పాటు చేసి, ప్రభువు దగ్గర నుండి మనము ఏదైనా పొందుకోగలమేమో అని చూడటమే, బహుశా మనము దేనినో తెలుసుకోవాలని ఆయన కోరుతుండవచ్చును."

మరియు ఇప్పుడు, మనముందున్నట్టి గొప్ప, ప్రాముఖ్యమైన అంశమేదనగా, వివాహము మరియు పరిత్యాగము. మరియు ఒక ప్రశ్న ఉన్నట్లైతే, ఒక జవాబు ఉండవలసియున్నది. ఒక జవాబు లేకుండా ఒక ప్రశ్నయనేది ఉండదు. అది ఏమైనప్పటికినీ, దానికి ఒక జవాబు ఉండవలసియున్నది. ప్రభువు చిత్తమైతే, ఆదివారము ఉదయమున, నేను దాని గురించి మాట్లాడగోరుచున్నాను.

8 మరియు పిదప, రేపు రాత్రికి, మనం పైన అక్కడ---ఆ పాఠశాలని ఏమని పిలుస్తారు? ["పార్క్ వ్యూ," అని సహోదరుడు నెవిల్ చెప్తున్నాడు.—సంపా.] పార్క్ వ్యూ ఆడిటోరియం. ఏంటండి అది? ["పార్క్ జూనియర్ హై."] పార్క్ జూనియర్ హై. అదెక్కడో ఎంతమందికి తెలుసు? మంచిది, సహోదరుడా నెవిల్, వారు బయట గురుతులను కలిగియుంటారని నేను అనుకుంటున్నాను, అవునా? ["అవును."] అది---అది సరిగ్గా ఇక్కడే దాదాపు—దాదాపు ముప్పావు మైలు ఉంటుంది, మరియు అక్కడ ఒక గురుతు ఉంటుంది. మీరు వెనుకకు తిరిగి, రోడ్డు దిగాలి. అది ఎత్తులో ఉన్న, ఒక చక్కని భవనము. మీరు మీ చేయి పెట్టుకొని, మరియు మీరు వ్రాసుకోవాలనుకున్నదానిని వ్రాసుకోడానికి వీలుగా ఉండే కుర్చీలు దానిలో ఉన్నాయి, మరియు—మరియు—మరియు మొదలగునవి ఉన్నాయి. మరియు ఇక్కడ ఆలయములో జరిగే కూడికలలో

క్రిక్కిరిసియుండేదానికంటే, దానిలో మీరు కొంచెం ఎక్కువే ఆనందిస్తారని నేను ఖచ్చితంగా చెప్పగలను. అక్కడ చాలా స్థలముంటుంది, విశాలమైన పార్కింగ్ స్థలం ఉంటుంది.

9 ఇప్పుడు, మనము కట్టుబడియుంటామని ప్రమాణము చేయాల్సివచ్చిన ఒక చిన్న నియమమును వారు కలిగియున్నారని నేను అనుకుంటున్నాను, అదేమిటంటే, ఆరు-న్నర వరకు ఆ మైదానంలోనికి రాకూడదు. [సహోదరుడు నెవిల్ ఇట్లు చెప్తున్నాడు, "ఐదు-న్నర వరకు రాకూడదు; ఐదు-న్నర కంటేముందు అక్కడ ఉండకూడదు."—సంపా.] మరియు ఏ సమయానికి...["తలుపులు ఆరు-న్నరకు తెరువబడతాయి."] ఆరు-న్నరకు అక్కడికి చేరుకోవడమనేది మంచి ఆలోచన అని నేను అనుకుంటున్నాను.

ఇప్పుడు, ఆరువేల మంది కూర్చోగలిగే మరొక ఆడిటోరియంను ఇక్కడ పట్టణములో వారు కలిగియున్నారు. మనము దీని విషయంలో నిజంగా బాగుగా ప్రవర్తిస్తే, ఆ మరొకదానిని ఇంకెప్పుడైనా ఒక పెద్ద కూటము కొరకు వారు మనకు ఇవ్వవచ్చును, బహుశా ఈ వేసవిలో నేను విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత ఏదో ఒక సమయంలో ఉండవచ్చును.

10 కాబట్టి మనం ఎంతవరకు కూర్చోగలుగుతామని నేను అనుకుంటున్నానంటే...అక్కడ మనము ఎంతమందిని కూర్చోబెట్టగలము? [సహోదరుడు నెవిల్ ఇట్లన్నాడు, "మనము సుమారు నాలుగు వేలమందిని కూర్చోబెట్టగలము."—సంపా.] నాలుగు వేలమంది. కాబట్టి, మీరు చూడండి, మనకు బాగానే స్థలం ఉంటుంది. ఎలాంటి తొక్కిసలాట ఉండదు. మరి కావున ఆరు-న్నరకి వచ్చేయండి. మరియు పిదప ప్రతియొక్కరూ, సరైన సమయములో లోపలికి రాగలరు, అందరూ ఒకేసారి రావచ్చు, మరియు మీరు—మీరు కూర్చోడానికి ఒక మంచి కుర్చీని కలిగియుంటారని నేను నిశ్చయంగా చెప్పగలను. అది ఈ విధంగా ఎత్తుగా ఉంటుంది, మరియు—మరియు మీరు వ్రాసుకోడానికి ఇంకా నోట్సు, మరియు తదితరమైనవి వ్రాసుకోడానికి అనుకూలమైన చోటు ఉన్నది. మరియు ప్రభువు చిత్తమైతే, అది ఎప్పుడు ప్రారంభమౌతుందంటే...

11 ఇప్పుడు నేను ఏమనుకుంటున్నానంటే, ఈ రాత్రి, ఇది బుధవారము రాత్రి ప్రార్థనా కూడిక అయ్యుండగా, మనము...ఈ స్థలము దాదాపు నిండిపోయినది, కాబట్టి రేపు రాత్రే మనం వెళ్తే మంచిదని నేను అనుకుంటున్నాను. ఒకవేళ ఇక్కడ పట్టనంతగా జనులు వస్తే, మనము అక్కడికి వెళ్ళగలుగుతామన్న ఆశతో, మేము దానిని అద్దెకు తీసుకున్నాము. కానీ అది...అక్కడికి వెళ్ళడం, రేపు రాత్రే అక్కడికి వెళ్ళడం ఉత్తమమని, నేను నమ్ముతున్నాను, సహోదరుడా నెవిల్, నీవు ఆ విధంగా అనుకోవడంలేదా? మరియు అది ఒక మంచి ఆలోచనగా ఉంటుందని ఎంతమంది అనుకుంటున్నారు? మరియు అప్పుడు మనం చాలా స్థలమును కలిగియుండవచ్చును. అది—అది ముందే అద్దెకు తీసుకోబడినది; ఇక్కడ సంఘములో కొందరు సహోదరులు దానికి వెల చెల్లించారు. అది మాకు ఒక రాత్రికి కేవలం యాభై డాలర్లు పడింది, మరది చాలా, చాలా...అన్నిచోట్లా అదేవిధంగా ఉంటే బాగుండునని నేను కోరుతున్నాను, ఒక్క రాత్రికి యాభై డాలర్లకే అంతమంది సరిపడేది ఉంటే బాగుండును, ఒక చక్కని క్రొత్త భవనము, మంచి వేదిక. మరియు, కానీ మనము...

12 అవును, మేము కానుకలు పడతామని, నేను అనుకుంటున్నాను. మరియు ఆ వ్యక్తులు వారు మాత్రమే దానికొరకు చెల్లించాలని మేము కోరడంలేదు; మేము దానికి చెల్లిస్తాము...వారికి తిరిగి చెల్లిస్తాము. అయితే మాకు అయిన ఖర్చు వచ్చాక, మంచిది, అప్పుడు, అవును, మేము కానుకలు పట్టడం ఆపివేస్తాము. మేము పట్టము...

13 మాతో ఎవరైనా క్రొత్తవారు ఉన్నట్లైతే చెప్తున్నాను, మేము దానిని, అనగా ప్రజలను డబ్బు కోసం ఎన్నడూ అడుక్కోవద్దని, బ్రతిమాలవద్దని, ఒత్తిడి చేయవద్దని మా నియమముగా పెట్టుకున్నాము. మేము కానుకల పాత్రను పంపిస్తాము, మరది కేవలం...ఒక మతపరమైన చర్యయైయున్నది. అనేకసార్లు, నేను, కనీసం ఆ కానుకల పాత్రను కూడా పంపకుండా ఉండడానికి ప్రయత్నించాను, కానీ అది పనిచేయదు. చూశారా? ఎందుకంటే, ఇవ్వడమనేది మన మతములో ఒక భాగమైయున్నది. అది మన విధినిర్వహణలో ఒక భాగమైయున్నది. అది కేవలం ఒక రూపాయి అయినా, లేదా అది ఎంతైనా, లేదా ఒక పైసా అయినా పర్వాలేదు, అంతే...

14 కాబట్టి మీరు గుర్తుంచుకోండి, ఒక రోజు, ఒక విధవరాలు ప్రక్కనుండి వెళ్ళడాన్ని యేసు చూసాడు, మరి అక్కడ ధనవంతులు ఆ కానుక పెట్టెలో వారి ధనమును వేస్తున్నారు. మరియు ఈ విధవరాలు అక్కడికి వెళ్ళినది, బహుశా ఆకలితోనున్న ఇద్దరు చిన్న పిల్లలు, ఆమె ప్రక్కన నడుస్తూ ఉండవచ్చును, మరి ఆమె తనకున్నదంతా ఇచ్చివేసినది, మూడు కాసులను ఇచ్చివేసినది. మరియు యేసు ఇట్లన్నాడు, "ఎవరు ఎక్కువ ఇచ్చారు?"

15 ఇప్పుడు, నేను గనుక అక్కడ నిలబడియుంటే, "సహోదరీ, అలా చేయవద్దు. మేము——మేము, చూడు, మా దగ్గర చాలా డబ్బు ఉన్నది," అని చెప్పియుండేవాణ్ణి. కానీ ఆయన ఆమెను అస్సలు ఆపలేదు. చూశారా? మార్గములో ఆమె కొరకు ఆయన ఇంకా గొప్పదానిని కలిగియున్నాడని ఆయనకు——ఆయనకు తెలుసు. కావున, చూడండి, తుదకు, మహిమలో ఆమెకు ఒక గృహము ఉన్నది, ఆమె అక్కడికి వెళ్ళబోతున్నది. మరియు ఆయన ఆమెను అస్సలు ఆపలేదు. ఆయన ఆమెను ఆమెయొక్క మూడు కాసులను వేయనిచ్చాడు, ఎందుకనగా ఆమె దానిని చేయాలని కోరినది. మరియు ఆమె పిల్లలను కలిగియుండి, మరియు ఒక విధవరాలైయుండి, మరియు బ్రతుకడానికి మూడు కాసులను మాత్రమే కలిగియుండి; ఆమె దానిని చేయడానికి ఇష్టపడవలసియున్నది. ఆమె, ఆమె దానిని చేయడానికి ఇష్టపడవలసియున్నది. కాబట్టి, మీరు చూడండి, ప్రజలు ఇవ్వగోరినప్పుడు, వారు దానిని చేయడానికి మీరు వారికి అవకాశము ఇవ్వవలసియున్నది.

16 అయితే ఇక్కడ నిలబడి, మరియు "యాభై డాలర్లు ఎవరు ఇస్తారు? ఇరవై డాలర్లు ఎవరు ఇస్తారు?" అని ప్రజలు చెప్పడం గురించి నేను ఆలోచిస్తుంటాను. అది మీ——మీ విచక్షణా జ్ఞానమునకు అవమానకరమని నేను అనుకుంటాను. ఒక——ఒక కూడికను నిర్వహించడానికి డబ్బు అవసరమవుతుందనే విషయాన్ని ప్రజలు గ్రహిస్తారని నేను——నేను అనుకుంటాను. మరియు వారిని, అనగా మేనేజర్లను నేను ఎన్నడూ ఆ విధంగా చేయనివ్వలేదు. "మీరు ఎప్పుడైతే అలా చేయాల్సివస్తుందో, అప్పుడది నేను ఆలయమునకు తిరిగి వెళ్ళాల్సిన

సమయమైయున్నది. తద్వారా, మనము దానిని చేయాల్సిన అవసరము ఉండదు," అని నేను చెప్పాను. అయితే ఒక సంపూర్ణ భక్తిపూర్వకమైన కూడికగా చేయడానికి, మనము కానుక పాత్రను పంపవలసియున్నదని నేను—నేను అనుకుంటాను.

17 మరియు కాబట్టి బహుశా వారు ప్రతి రాత్రి ఒక చిన్న కానుక పాత్రను పంపిస్తారు, "సరి, ఇప్పుడు మనం కానుకలు పడదాము," అని చెప్తారు. మరియు వారు కానుక పాత్రను పంపుతారు, మరియు అది—అది అక్కడితో అయిపోతుంది.

18 మరియు ప్రతి రాత్రి, ప్రభువు చిత్తమైతే, సంఘము కొరకు ఎంతో ఖచ్చితమైన ఒక వర్తమానమును ప్రభువు నా హృదయంలో ఉంచాడని నేను అనుకుంటున్నాను. నేను అనేక రోజులు ప్రార్థనలో ఉన్నాను. మరియు నేను అందులోకి వెళ్ళను, ఎందుకంటే గడిచిన దినమున నిజంగా గొప్పగా ఉండిన ఒక గొప్ప విషయం జరిగినది. మరియు దాని గురించి మీకు చెప్పాలని నేను ఆత్రుతతో ఉన్నాను. మరియు ఇప్పుడు, బిల్లీ చెప్పినట్లు, అనేకమంది అడుగుతున్న, ప్రధానమైన అంశము ఏదని నేను అనుకుంటున్నానంటే, అది *వివాహము మరియు పరిత్యాగము* గురించైయున్నది. మరది, ఒక—ఒక గొప్ప అంశమైయున్నది, మరియు దానిని ఎలా సమీపించాలో నాకు—నాకు తెలియలేదు. మరియు నేను దాని గురించి ప్రార్థించడానికి పైకి వెళ్ళాను, మరియు ప్రభువు నన్ను కలుసుకున్నాడు. మరియు నాకు తెలుసు, నేను...నేను దానిని కలిగిలేను, కానీ దేవుడే దానిని నాకు ఇచ్చాడు; ఇప్పుడు నేను దానిని కలిగియున్నాను. దేవుడు నాకు సరియైన జవాబు ఇచ్చాడు, చూడండి, చూడండి, మరియు అది సత్యమని నాకు—నాకు తెలుసు.

19 మరియు కాబట్టి ఇంకను ఖచ్చితంగా నిర్ణయించలేదు, బహుశా, నేను మన సహోదరీలను, ఆదివారమున కూటమునకు రావద్దని అడుగుతానేమో, అయితే నాకు—నాకు తెలియదు. వివాహమైన స్త్రీలు తమ భర్తలతో కలసి రావాలనుకుంటున్నారా లేదా అనేదానిపై అది ఆధారపడియుంటుంది. చెప్పబడవలసిన కొన్ని కీలకమైన విషయాలు ఉన్నాయి, వాటి గురించి సత్యము చెప్పబడవలసియున్నది, మరియు ఏ విధంగా...మరియు కాబట్టి మేము ఖచ్చితంగా, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** నుండి దానిని మీ ముందుంచాలని కోరుతున్నాము, అప్పుడు మీరు దానిని పొందుకుంటారు. అప్పుడు మీరు సరిగ్గా సత్యమేదో తెలుసుకుంటారు. మరియు దానిని చేస్తాడని నేను ఆయనను నమ్ముతున్నాను.

20 మరియు, ఇప్పుడు, ఈ మధ్యనే ఒక రోజు నేను ఇక్కడ రెస్టారెంటులో ఉన్నాను, తింటూ ఉన్నాను, మరియు—మరియు జెర్రీ ఇంకా వారందరూ మీ కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. వారు ఇట్లు చెప్పారు, ఇట్లన్నారు, "సరి, మేము..." కొందరు, అక్కడుండే అబ్బాయిలలో ఒకతను వచ్చాడు, ఇట్లన్నాడు, ఈ వ్యక్తి ఇట్లన్నాడు, "ఈ వారం నాకు బాగానే లాభం వస్తుంది," ఇంకా ఇట్లన్నాడు, "వారు...లేదా, ఈ రాబోయే రెండు వారాలు బాగానే లాభం వస్తుంది." ఇట్లన్నాడు, "వారికి ఇక్కడ, బాస్కెట్ బాల్ గురించో, లేదా మరిదేని గురించో ఒక—ఒక కూడిక ఉన్నది." ఇట్లు చెప్పాడు, అప్పుడు ఇట్లన్నాడు, "బ్రెన్హామ్ అక్కడ ఉన్నాడు,

ఒక కూడికను కలిగియుండబోతున్నాడు." అతడు ఇట్లు చెప్పాడు, "నేను చాలా మందికి ఆహారం పెడతాను." అక్కడున్న స్థలములలో ఒకటైన, ఆ ర్యాంచ్ హౌస్ రెస్టారెంట్ వద్దనైయున్నది. మరియు వారు...మాతో నిజంగా మంచిగా ఉన్నారు.

21 మరియు వారు ఖచ్చితంగా గొప్పగా చెప్తూ మీ గురించి మంచి విషయాలను చెప్పారు గనుక, నేను మీ అందరినీ అభినందిస్తున్నాను.

22 ఒక ఉదయమున అక్కడ ర్యాంచ్ హౌస్ వద్దనున్న మేనేజరు నన్ను కలిశాడు. ఆరిజోనా నుండి, నేను దాదాపు రెండున్నరకు చేరుకున్నాను. మరియు అతడు ఇట్లన్నాడు, "మంచిది, సహోదరుడా బ్రెన్హామ్," ఇట్లన్నాడు, "మీరు మరొక కూటమును పెట్టబోతున్నారని నేను విన్నాను." ఇట్లన్నాడు, "నేను ఎక్కువ పనివారిని తెచ్చుకున్నాను," అని అతడు అన్నాడు. ఇంకా ఇట్లన్నాడు, "పిదప నేను ఒక్క విషయం చెప్పగోరుతున్నాను, అదేమిటంటే అక్కడ నుండి వచ్చే ఆ ప్రజలు," ఇట్లన్నాడు, "వారు నిజంగా చాలా మంచి ప్రజలైయున్నారు." ఇప్పుడు, మీ విషయంలో అది నాకు చాలా మంచి భావనను కలుగజేసింది, చూడండి.

ఎందుకంటే, చివరికి, మీరు నా కిడ్స్ అని నేను భావిస్తున్నాను, మరియు నేను——నేను, లేదా, నా పిల్లలు అని భావిస్తున్నాను. మరియు కావున నేను... కిడ్ అనేది ఒక మేకను సూచిస్తుంది, మరియు మీరు మేకలు కాదు. మీరు నా గొర్రెపిల్లలైయున్నారు. అది ఎలాగుంది? నేను మేపడానికి ఆయన నాకు అనుమతించినట్టి గొర్రెపిల్లలు మీరు. మరియు అది——అది...నేను దానిని చేయడానికి ఆయన నాకు అనుమతిస్తాడని నేను నమ్ముతున్నాను. మనం ఇక ముందుకు వెళ్తున్నాము.

23 మరి ఈ *వివాహము మరియు పరిత్యాగము* విషయమైతే, ఆ ఏడు ముద్రల సమయమప్పటి నుండి, నేను దాని మీద మాట్లాడాలని ఆశించాను. మీకు తెలుసు కదా, ఆ మర్మ-...మర్మములన్నీ కూడా వాటిలో, ఆ ఏడు ముద్రలు తెరువబడుటలో తెలియజేయబడవలసియున్నవి, బైబిలులోని మర్మములన్నీ తెలియజేయబడవలసియున్నవి. మరియు నేను ఆలోచిస్తూ ఉన్నాను, ఇప్పుడు వృద్ధుడనవుతుండగా, నేను——నేను ఇట్లనుకున్నాను నేను...నేను కనీసం దానిని రికార్డు చేపించి టేపులలో ఉంచడం మంచిది అని నేననుకున్నాను, ఎందుకంటే ఒకవేళ నాకు ఏదైనా జరిగితే, అప్పుడు "ఆయన మనస్సులో ఏముందోనని ఆశ్చర్యపోతున్నాము. ఆయన ఏమి చెప్తాడో?" అని సంఘము ఆలోచిస్తూ ఉండవచ్చును. మరియు ఎంతో కఠినంగా అగుపించే ఆ అంశములన్నీ; వాటిని...ప్రభువుయొక్క సహాయము ద్వారా నేను వాటిని మీకు అందించడానికి ప్రయత్నిస్తానని, నేను అనుకుంటున్నాను. మరియు పిదప——పిదప ఏదైనా జరిగినట్లైతే, మరియు ఆయన రావడానికిముందే నేను వెళ్ళిపోతే, అప్పుడు మీరు——మీరు వాటిని రికార్డులో కలిగియుంటారు.

24 మనకు కొన్ని క్రొత్త పుస్తకాలు వచ్చాయని నేననుకుంటున్నాను. సహోదరి వేల్ ను నేను చూస్తున్నాను; డాక్టరు ఇక్కడ ఉన్నారో లేదో నాకు తెలియదు. సహోదరి వేల్, అతడిక్కడ ఉన్నాడా? అతడు కూటములోనే ఉండియుంటాడు. నాకు అతడు కనిపించడంలేదు. అయితే, ఓ, అవును, ఆ వెనుకాల ఉన్నాడు. మరి సహోదరుడు వేల్ ఒక పుస్తకమును వ్రాసాడు, మరియు అది ఒక...నేననుకున్నాను, ఈ రోజు వారు, రెండు అని చెప్పారని నేను నమ్ముతున్నాను. సహోదరుడా వేల్, అది

నిజమేనా, ఇప్పుడు ఇక్కడ నీ దగ్గర రెండు ఉన్నాయా? రెండు పుస్తకాలు. ఇప్పుడు, నాకు తెలియదు, నేను...నాకు అర్థమైనదానిని బట్టి, ప్రతియొక్కరు ఒక్క ప్రతిని పొందుకుంటారు. కాబట్టి నేను...మీరు గనుక...నాకు అర్థమైనదాని ప్రకారం అది ఆ విధంగా ఉంది. ఆ విషయంలో నేను తప్పైయుండవచ్చును.

25 మరియు పిదప ఏడు సంఘకాలములు పూర్తైనది (సహోదరుడా వేల్, అది నిజమేనా?) మరియు ఇప్పుడు ముద్రణలో ఉన్నది. మీరు వాటిని పొందుకోడానికి ఇష్టపడతారని నాకు తెలుసు, ఎందుకంటే అవి మీ హృదయాలలో ఉన్న చాలా ప్రశ్నలకు జవాబునిస్తాయి. మరియు పిదప దాని తర్వాత, మంచిది, మీకు తెలుసు కదా, ఏడు ముద్రలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడానికి మేము ప్రయత్నించబోతున్నాము, తద్వారా ప్రతియొక్కరు దానిని తమకు——తమకు కావలసిన విధానములో తాము చదివగలుగుటకైయున్నది, దానిని అధ్యయనం చేసి మరియు గ్రహించగలుగుటకైయున్నది. నేను ఏమనుకున్నానంటే అది వ్రాయబడినప్పుడు, అది...

26 మొదటిగా, మేము దానిని అది వ్రాయబడిన విధంగానే లేదా పలుకబడిన విధంగానే, దానిని నేరుగా టేపులోనుండి తీసాము. మీకు తెలుసు కదా, మనం ఒక ప్రసంగమును బోధించవచ్చును, అది ఒక విషయం, మరియు పిదప ఒక పుస్తకముగా వ్రాయడం, అది ఒక విషయం. చూడండి, ఎలాగంటే నేను ఒక అంశము గురించి మాట్లాడితే, నేను ఈ విధంగా చెప్పినట్లైతే, "ఇప్పుడు, సర్ప సంతానము," అని నేను అన్నట్లైతే, అది మీకు అర్థమవుతుంది, చూడండి.

మంచిది, ఇప్పుడు, సరిగ్గా అది చెప్పబడినట్లే అక్కడ వ్రాయబడితే, ఆ పుస్తకమును చదివేవారు, "సర్ప సంతానము ఏమిటి?" అని ఆశ్చర్యపోతారు. చూశారా? మరియు వారు దానిని ఎరుగరు. ఆ పుస్తకము ప్రిన్స్టన్ వంటి ఒక స్థలముకైనా లేదా ఇంకెక్కడికైనా వెళ్ళిందంటే, మరి మనం అవివేకమైన ప్రజలమని వారు——వారు అనుకుంటారు.

కాబట్టి దీని విషయంలో నాకు సహాయం చేసి మరియు ఆలోచన సరళి సరిగ్గా కొనసాగేటట్లు, దానికి వ్యాకరణం చేయడానికి సహోదరుడు వేల్ ను నేను తీసుకున్నాను. మరియు నా వ్యాకరణమైతే వారు...అది వారికి ఎంతో ఖచ్చితంగా, ఒక మర్మముగా ఉంటుంది. కాబట్టి...సహోదరుడు వేల్ దాని విషయంలో ఎంతో బాగా పనిచేశాడు, కాబట్టి అతడు ఒక...

27 మరియు పిదప, దానిని చేయడంలో, మన ప్రశస్తమైన సహోదరుడు, ఎలాగో, మరి కొంచెం ప్రేరేపణను పొందుకున్నాడని నేను అనుకుంటున్నాను, మరియు వాటి నుండి, అతడు కొన్ని, తన స్వంత పుస్తకాలను వ్రాయబోతున్నాడని అతడు చెప్పాడు. మరియు కావున అతడు, *ఇరవైయవ-శతాబ్దపు ప్రవక్త* అని పిలువబడే ఒకదానిని వ్రాసాడని నేను నమ్ముతున్నాను, మరియు మరొకటి, *లవొదికయ సంఘము,* లేదా అటువంటిదేదో అని, నేను నమ్ముతున్నాను.

28 మరియు ఈ రాత్రి, బిల్లీ నాతో చెప్పాడు, ఈ రోజు అవి అనేక వేల ప్రతులు ఇక్కడికి వచ్చాయని నేను నమ్ముతున్నాను; టెక్సాస్ నుండి ఒకరు వాటిని తెచ్చారని చెప్పాడు. మరియు కావున, అవి ఇక్కడుంటాయి. మరియు అవి ఏమిటనేది, వారు దానిని ప్రకటిస్తారని, నేను అనుకుంటున్నాను. అవి స్పాన్సర్ చేయబడినవని నేను

అనుకుంటున్నాను. నాకు ఖచ్చితంగా తెలియదు. మరియు అది అలాగైనట్లైతే, మీరు చూడండి, అవి మీకు, ఉచితంగా ఇవ్వబడతాయి. మరియు మీరు వాటిలో ఆనందిస్తారని మేము ఆశపడుతున్నాము. మరియు మీరు ఆనందించినట్లైతే, ఆ వెనుక వేల్ సహోదరునితో కరచాలనం చేసి మరియు మీరు వాటిని ఎంతగా అభినందిస్తున్నారో అతనికి తెలియజేయండి. నేను, వాటిని ఇంకా చదవలేదు. నేను వాటిని చదివితే, దాని విషయంలో నేను నా మనస్సు మార్చుకుంటానేమో, కాబట్టి ఈ వారం నాకు అవకాశము దొరికినప్పుడు నేను వాటిని చదవడానికి ప్రయత్నిస్తాను, నాకు సాధ్యపడితే చదువుతాను.

29 ఇప్పుడిది బుధవారం రాత్రియైయున్నది, మన కూడిక అధికారికంగా రేపు రాత్రి ప్రారంభమౌతుంది. కానీ ఇక్కడ, మీ మధ్య ఉండుటను బట్టి, మరియు—మరియు మీరందరూ ఇక్కడ ఉన్నారని ఎరిగియుండి, నేను—నేను—నేను అసలు అక్కడ ఇంటివద్ద ఉండలేకపోయాను. నేను...సరిగ్గా ఎలాగంటే, మీకు తెలుసు కదా, మీ బంధువులు కొందరు వచ్చినప్పుడు, మీకు తెలుసు కదా, మరి వారిని కలుసుకోడానికి మీరు వీధి చివరకు పరుగెత్తుతారు, మీకు తెలుసు కదా. మరియు—మరియు నేను—నేను కూడా పరుగెత్తుకొని వచ్చి మరియు—మరియు జఫర్సన్విల్ కు మిమ్మల్ని ఆహ్వానిస్తానని నేను అనుకున్నాను. మరియు అయితే ఈ గడిచిన వారము నేను...

కాదు, నన్ను మన్నించండి, దాదాపు, మూడు వారాల క్రితం, నేను ఇంటికి వచ్చాను. నేను ప్రయత్నిస్తూ ఉన్నాను...అక్కడ ఆరిజోనాగుండా నేను కొన్ని కూడికలలో ఉన్నాను, మరియు విశ్రాంతి తీసుకోడానికి ప్రయత్నించుటకు నేను తిరిగివచ్చాను. మరియు నేను ఒక వేట యాత్రకు వెళ్ళాను, మరియు ఆరిజోనా రాష్ట్రంలో అత్యంత పెద్దదానిగా నమోదు చేయబడిన కొండసింహాన్ని నేను—నేను పట్టుకున్నాను. దానిని పట్టుకోడానికి నేను అడవిగుండా ఇరవై మైళ్ళు దాని వెంటపడ్డాను.

30 అయితే పిదప ఆలోచించడానికే ఎలాగుందంటే, మరి నేను ఒక చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడు నేనెప్పుడూ అనుకోలేదు...ఈ సంగతులు ఎలా జరుగుతాయో చూపించడానికి చెప్తున్నాను, మేము అక్కడున్న నెలల కొరకు, ప్రభువు మాకు అక్కడ ఒక చిన్న స్థలమును ఇచ్చాడు, మరియు పిల్లల కొరకు పాఠశాలను అనుగ్రహించాడు.

ఒకప్పుడు నేను ఒక చిన్న పిల్లవాణ్ణి. ఈ రాత్రి జిమ్మీ పూల్ ఇక్కడ ఉన్నాడని నేను అనుకుంటున్నాను, బహుశా అతని తండ్రియైన, పెద్ద జిమ్ ఇక్కడ ఉండవచ్చును. మేము కలిసి పాఠశాలకు వెళ్ళాము, మరియు చినిగిన బట్టలు తొడుగుకున్న ఒక పిల్లవాడిగా, అక్కడ కూర్చొనియుండటం నాకు గుర్తున్నది, మరియు బూట్లు, టెన్నిస్ బూట్లు వేసుకునేవాణ్ణి, కాలివ్రేళ్ళు వాటినుండి బయటకు వచ్చియుండేవి; ఒకరినుండి ఒక కాగితమును, మరియు మరొకరినుండి ఒక పెన్సిల్ ను అడిగి తీసుకునేవాణ్ణి.

31 నేను కవిత్వాలు వ్రాసేవాణ్ణి. మరియు ఇక్కడున్న, శ్రీమతి. ఉడ్, ఈ మధ్యాహ్నం నా చేత దానిని చెప్పించి టేపులో రికార్డు చేసింది, అది నా పాత ఫోర్డ్ కారు గురించైయున్నది, మీకు తెలుసు కదా, మరియు అది—అది ఒక మంచి

కవిత్వమైయున్నది. ఇప్పుడు, ఆమె, “మంచిది, నీవు ఇప్పుడు దానిని మిస్టర్. ఫోర్డ్ కి పంపాల్సింది” అని అన్నది.

“అందులో చాలా ఎక్కువ సత్యము ఉందని, నేను అనుకుంటున్నాను,” అని నేనన్నాను, ఆ ముందు భాగం వదులై కొట్టుకోవడం గురించి, మరియు వెనుక వచ్చే పెద్ద శబ్దం గురించి, మరియు చైనావారి పజిల్ లాగా ఉన్న స్టీరింగు గురించైయున్నది. అయితే నేను...అది—అది ఒక...నేనెల్లప్పుడు ఇట్లు చెప్పాను, నేను చేయాల్సిన ఒకే ఒక్కటి ఏమిటంటే నాలుగు చక్రాలు ఉన్నాయో లేదో లెక్కబెట్టుకొని, మరియు అది స్టార్ట్ అయ్యేంతగా దానిని ఊపి మరియు పిదప దానిలోకి ఎక్కడమే. నేను ఇట్లన్నాను, “నేను దానితో కొండ ఎక్కడం మొదలుపెట్టినప్పుడు అది బాగానే ఉంటుంది, ‘నేను చేయగలనని నేను అనుకుంటున్నాను, నేను చేయగలనని నేను అనుకుంటున్నాను, నేను చేయగలనని నేను అనుకుంటున్నాను,’ అని చెప్తూ, అది కేవలం చాలా నెమ్మదిగా వెళ్తుంది. పిదప ఆవలి వైపునకు చేరుకున్నాక, ‘నేను చేయగలనని నేను అనుకున్నాను, నేను చేయగలనని నేను అనుకున్నాను,’ అని అనడం మొదలుపెడుతుంది.”

ఆ విధంగానే మనం ఈ కొండను ఎక్కుతాము, యాత్రికుని ప్రయాణము పుస్తకమువలె ఉన్నది. కాబట్టి మనము...

32 నేను వ్రాసిన ఒక చిన్న పద్యమును నేను కలిగియున్నాను, అది ఈ విధంగా ఉంటుంది. మరియు అందులో ఇట్లన్నాను...ఇప్పుడు, అసలు ఆలోచించండి, అప్పుడు నా వయస్సు కేవలం పన్నెండు సంవత్సరాలే. మరియు ఒక రోజు, అక్కడ నిలబడియుండి, ఆ లోయ వైపు చూస్తూ, మరియు ఇలా ఆలోచిస్తున్నాను, “ఆ సింహము సరిగ్గా ఇక్కడ ఈ వేటగదిలోనే తగిలించబడి, కిటికీనుండి బయటకి చూస్తూ ఉంటుంది,” ఒక గాజు కిటికీయైయున్నది. నేను ఒక చిన్న పద్యము గురించి ఆలోచిస్తూ ఉన్నాను. నేను వెనక్కి వెళ్ళి మరియు దానిని తీశాను, అది ఈ విధంగా ఉంటుంది. దేవుడు ఎలా చేస్తాడో అసలు ఆలోచించండి...

33 ప్రతీ ప్రేరేపణలో దేవుడు ఉన్నాడని మీరు నమ్ముతున్నారా? ఒక పాటను దేవుడే వ్రాయాలి. పాటలలో దేవుడు ఉన్నాడని మీరు నమ్ముతున్నారా? యేసు అలాగు చెప్పాడు. ఆయన ఆ వెనుక దావీదు గురించి ప్రస్తావించి ఇట్లన్నాడు, “కీర్తనలలో దావీదు ఏమి చెప్పాడో మీకు తెలియదా? మీకు తెలుసా, అది...”

34 సాక్ష్యాత్తు సిలువ మరణాన్ని చూడండి. దావీదు దానిని, 22వ కీర్తనలో పాడియున్నాడు, “నా దేవా, నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? నా ఎముకలన్నియూ, వారు నన్ను తేరి చూచుచున్నారు. వారు నా చేతులను పాదములను పొడిచియున్నారు.” మీకు తెలుసు కదా, మరి అది ఒక పాటయైయున్నది. కీర్తనలు అనగా ఒక—ఒక పాటయైయున్నది.

35 మరియు ఈ పద్యంలో, అది ఎలా నెరవేరినదో గమనించండి. అరువు తెచ్చుకున్న ఒక కాగితపు ముక్కతో ఒక చిన్న పిల్లవాడిగా, అక్కడ కూర్చొని, నేను ఇట్లు వ్రాసాను:

> నేను బెంగ కలిగియున్నాను, ఓ, ఆ నైరుతి ప్రాంతము కోసం
> ఎంతో బెంగ కలిగియున్నాను,

అక్కడ ఆ పర్వత శిఖరాలపై గాఢమైన నీడలు పడుతుంటాయి.
ఆ ఊదా పొగమంచులో నక్కి నక్కి తిరుగుతున్న ఒక నక్కను నేను చూడగలుగుతున్నాను,
దూరంగా ఎద్దులు మేత మేసే మైదానాల్లో ఒక తోడేలు అరుపును నేను వినగలుగుతున్నాను.
మరియు దూరాన్న ఆ క్యాటలీనా పర్వతాలలో, ఆరిజోనా సరిహద్దులలో,
ఎక్కడో ఒక లోయలో ఒక సింహముయొక్క మూలుగును కూడా వినగలుగుతున్నాను.

36 నలభై సంవత్సరాల తర్వాత, ఆ సింహం నేరుగా నా ముఖములోకి చూస్తుండగా, నేను అదే లోయ దగ్గర కూర్చొనియున్నాను.

ఓ దేవా, స్నేహితులారా, ఆ నదికి ఆవల ఎక్కడో ఒక దేశము ఉన్నది. అది అసలు...అది అక్కడ ఉండవలసియున్నది. చూశారా? దాని—దాని గురించి ఎంతో చెప్పబడుతుంది. ఈ విషయాలన్నీ కూడా ఏదో పురాణ గాథలు కావు; అవి...అవి నిజమైనవి. అవి వాస్తవాలైయున్నవి. ఎవరితోనైతే ఎప్పటికీ అక్కడ జీవించాలని నేను ఆశిస్తున్నానో, అట్టి ఈ ప్రజలతో ఈ రాత్రి ఇక్కడ ఉన్నందుకు నేనెంతగానో ఆనందిస్తున్నాను, మరి అక్కడ ఇక వ్యాధి, లేదా మరణము, లేదా ఎడబాటు ఎంతమాత్రమూ ఉండవు. మరి అప్పుడు ప్రయాణమనేది మనకు పెద్ద కష్టం ఏమీ కాదు.

37 ఇప్పుడు, వాక్యము చదివి మరియు కొంత కలిగియుండకుండా...ఏ కూటము సంపూర్ణము కాదని నేను అనుకుంటున్నాను.

సహోదరుడా నెవిల్, నేను ఇప్పుడే ఇక్కడికి నడచుకుంటూ వచ్చాను. అంతలో నీవు నేను మాట్లాడాలని కోరావని బిల్లీ చెప్పాడు. అది నిజమేనా, సహోదరుడా నెవిల్? [సహోదరుడు నెవిల్ ఇట్లన్నాడు, “ఆమేన్. అవును. నిశ్చయంగా.”—సంపా.] బహుశా, నేను, కొంచెము ఎక్కువగా చనువు తీసుకున్నానేమో, కానీ దాని విషయమై నేను—నేను ఆనందంగా ఉన్నాను.

కాబట్టి పాటలు మరియు మొదలైనవి సిద్ధపరచుకున్న మీరు, మీరెప్పుడు పాడవలసియున్నదో తెలుసుకోడానికి సహోదరుడు నెవిల్ ను కలవండి, మరియు పిదప, వాటిని అక్కడ పాడండి. కేవలం ఒక అర్ధగంట ప్రారంభ కార్యక్రమము కలిగియుంటాము, తర్వాత మనం నేరుగా ఈ లోతైన వర్తమానములలోకి వెళ్ళి ప్రభువు ఏమి చేస్తాడో చూద్దాము. మరియు నేను కేవలం నమ్ముతున్నాను...

38 మనం సత్యాన్ని కలిగియున్నామని నేను—నేను నమ్ముతున్నాను. దాని విషయమై నేను సంతృప్తి చెందుతున్నాను. గోధుమ, ఖచ్చితంగా, తొక్క దాని నుండి వెనక్కి లాక్కుంటుందని నేను నమ్ముతున్నాను. మీకు తెలుసా. మరియు, చూడండి, రేపు రాత్రి, బహుశా దానిమీద నేను కొద్దిగా ఉపోద్ఘాతమును ఇస్తాను, చూడండి, గోధుమ నుండి తొక్క ఏ విధంగా వెనక్కి లాక్కుంటుందనే దాని గురించియైయున్నది. అయితే గోధుమ మాత్రం పరిపక్వము చెందడానికి,

కుమారునియొక్క సన్నిధిలో పడియుండవలసియున్నది. మరియు స్నేహితుడా, ఆ కారణము బట్టియే మనము ఇక్కడ ఉన్నాము, ఇక్కడున్న మన ప్రజలయొక్క చిన్న గుంపు కుమారునియొక్క సన్నిధిలో ఉండి, క్రీస్తుకు ఎంతో పరిపక్వమై, అది ఆయన బల్లమీద రొట్టెగా మారుట కొరకైయున్నది. అది దానినే చేయాలని నేను కోరుతున్నాను.

39 పద్యాలు, మరియు మొదలగునవి వల్లించిన తర్వాత, ఇప్పుడు మనం వాక్యమును సమీపించడానికి ముందు, మనము మరలా ప్రార్థించుకుందాము. పిదప మనము ఒక అంశమును తీసుకోబోతున్నాము.

40 ప్రియమైన యేసూ, నీ పైన వేచియుండగా, ఈ కొద్ది మాటల్లో, ఇప్పుడు ఈ రాత్రి మాకు సహాయము చేయుము. మరియు ప్రభువా, నీ కృప మరియు కనికరము మాతో ఉండాలని మేము ప్రార్థిస్తున్నాము. మా హృదయాలను మృదువుగా చేయుము; ప్రతి విధమైన తొక్కలను, ముళ్ళను, గచ్చతీగలను వెనుకకు నెట్టివేసి, ప్రభువా, దేవునియొక్క ధన్యకరమైన సూర్యకాంతిని వాక్యము పైన ప్రసరింపజేయుము. మరియు మా మధ్యలో ఒక్క రక్షించబడని వ్యక్తియైనా ఉండకుండునట్లు మేము ఒక గొప్ప కూడికను కలిగియుందుముగాక, పిల్లలందరూ దేవునిరాజ్యములో ఉందురుగాక. తండ్రీ, పరిశుద్ధాత్మ బాప్తిస్మము లేనివారు, వారు దానిని పొందుకొందురుగాక. ప్రభువా, ఈ కాలంలో మేము తెలుసుకోవలసియున్న గొప్ప మర్మములన్నీ, మాకు తెరవబడునుగాక; మరియు మేము దేవునియొక్క స్పష్టతను చూడగలుగుతాము, దాని ద్వారా ఎలా నడుచుకోవాలో మరియు ఎలా ప్రవర్తించాలో మేము తెలుసుకొని, మమ్మల్ని మేము సరిచేసుకుంటూ మరియు మా శరీర అవయవములను వాక్యముయొక్క క్రమశిక్షణలోకి తీసుకువచ్చుటకైయున్నది, తద్వారా ప్రభువైన యేసు ఆసన్నమగు ఈ ప్రస్తుత దినములో ఎలా జీవించాలో మేము తెలుసుకొనుటకైయున్నది.

41 ప్రభువా ఈ రాత్రి నీ వాక్యాన్ని నేను చదువుతుండగా, కొద్దిపాటి విద్యగలవాడను గనుక, బహుశా నేను, కొన్ని పదాలను చదువగలనేమో, మరియు మిగతావి సరిగ్గా ఉచ్చరించలేకపోవచ్చునేమో. కానీ, ప్రభువైన దేవా, నీవు మాత్రమే దాని నుండి పాఠ్యసందర్భాన్ని తీసుకురాగలవు. నీవు మాత్రమే దానిని చేయగలవు. ఒక మానవమాత్రుడు దానిని చేయడానికి అసలు ఏ—ఏ మార్గమూ లేదు; ప్రభువా, అది నీ చేతుల్లోనే ఉన్నది. కాబట్టి, ప్రతీ రాత్రి, నీ వాక్యములో మరుగైయున్న సంగతులను మాకు దయచేయుము, తద్వారా మేము మరి శ్రేష్ఠమైన క్రైస్తవులమై మరియు మేము జీవిస్తున్న కాలానికి తగినట్టుగా, క్రైస్తవ్యమునకు మాదిరిలుగా ఉండేటట్లు జీవించుదుము గాక. ప్రభువైన యేసు నామములో మేము అడుగుచున్నాము. ఆమేన్.

42 ఇప్పుడు, మీలో చాలామంది, మీ బైబిళ్ళలో, మీరు యోనా గ్రంథమును తీయాలని నేను కోరుతున్నాను. అది ఒక...మనం ఎల్లప్పుడూ యోనా గురించి ఒక పడిపోయినవాడని మరియు అటువంటి ప్రతీది అని ఎక్కువగా మాట్లాడుతుంటాము. కానీ నేనెల్లప్పుడూ యోనా తరఫునే నిలబడ్డాను. యోనా పడిపోయాడని నేను నమ్మను. నేను—నేను దానిని నమ్మను. నేను ఇట్లు నమ్ముతాను అది కేవలం...మనము కొన్నిసార్లు దాన్ని ఉపయోగిస్తాము, “అతడొక యోనా,” అని అంటుంటాము. అయితే మనము గనుక...నేను

ఇదివరకే దాని మీద, ఇంకొక విధానములో మాట్లాడాను, యోనా విషయంలో నేను ఏమి అనుకున్నాను అన్నది, ఏమి జరిగిందన్నది చెప్పాను.

> ***యెహోవా*** *వాక్కు అమిత్తయి కుమారుడైన యోనాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను,*
>
> *నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక; నీవు లేచి, మరియు నీనెవె మహాపట్టణమునకు పోయి, దానికి దుర్గతి కలుగునని ప్రకటించుము.*
>
> *అయితే* ***ప్రభువు*** *సన్నిధిలో నుండి తర్షీషు పట్టణమునకు పారిపోవలెనని, యోనా యొప్పేకు పోయి; మరియు తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి: ప్రయాణమునకు కేవు ఇచ్చి,* ***ప్రభువు*** *సన్నిధిలో నిలువక ఓడవారితో కూడి తర్షీషునకు పోవుటకు, ఓడ ఎక్కెను.*

43 అది ఒక బాధాకరమైన ముగింపు కాదా? ప్రభువు సన్నిధిలో నుండి పారిపోతున్న ఒక మనిషి, మరి అదే నా పాఠ్యాంశమైయున్నది.

44 ఇప్పుడు, మొదటిగా మనము దీని గురించి ఆలోచించాలి. యోనా... అతడు ఇక్కడ ఈ పెద్ద కార్యమును చేయడానికి కారణము, ప్రధానమైన కారణము ఏమిటంటే, యోనా ఒక యూదుడై ఉండుటను బట్టియే, అని నేను నమ్ముతున్నాను. మరియు ఒక అన్యుల పట్టణానికి వెళ్ళి దానికి వ్యతిరేకంగా కేకలు వేయమని, అతనికి చెప్పబడినది; వారు అతణ్ణి చేర్చుకోరని అతడు అనుకున్నాడు. ఎందుకంటే, ఆ అన్యులు, “ఈ యూదుడికి మాతో ఏమి పని?” అని అనుకోవచ్చును. అయితే, మీరు చూడండి, మరొక విషయం ఏమిటంటే, అది మనకిక్కడ ఒక గొప్ప విషయాన్ని చూపిస్తుంది, అదేమిటంటే దేవుడు యూదులకు మాత్రమే దేవుడు కాదు గానీ, ఆయన అన్యులకును దేవుడైయున్నాడు. ఆయన సమస్త జనులకు దేవుడైయున్నాడు.

45 ఆయన కేవలం యూదులను ఎన్నుకున్నాడు. యూదులు దేవునియొక్క ఎన్నుకోబడిన ప్రజలుగా పిలువబడ్డారు. వారు ఒక ప్రత్యేకమైన కారణము కొరకు ఎన్నుకోబడ్డారు. మరియు ఆ కారణమేమిటంటే, వారికి ధర్మశాస్త్రమును ఇవ్వడానికైయున్నది, మరియు వారు దానిని పాటించలేకపోయారు. మరియు ధర్మశాస్త్రమును పాటించడం అసాధ్యమని, మరియు ఆయన ఒక——ఒక—— ఒక నీతిమంతుడైన దేవుడని, ఆ ప్రజల ద్వారా, ఆయన చూపించాడు. మరియు దర్మశాస్త్రము నీతిని కోరినది, కానీ ఒక మనిషిని బయటకు తీసుకురాడానికి, ధర్మశాస్త్రములో ఎటువంటి కృప లేదు. ధర్మశాస్త్రము ద్వారా ఎటువంటి అపరాధ రుసుము చెల్లించబడలేదు, అయితే ఆ అపరాధ రుసుమును చెల్లించి, లేదా ధర్మశాస్త్రము మనల్ని పెట్టిన ఆ స్థితి నుండి బయటకు తీసుకురాడానికి కృప అవసరమైనది.

46 మరియు బైబిలు గ్రంథములోని, ఈ చిన్న ప్రవక్తలలో ఒకడైన యోనా, ఈ పట్టణములోకి వెళ్ళడానికి పిలువబడ్డాడు.

మరియు మనందరి యొక్క ప్రతిబింబమును ఇక్కడ మనము కనుగొంటాము. మనలో ప్రతియొక్కరము, మనము ఎప్పుడూ ఏదో ఒకదాని నుండి పారిపోతూ ఉంటాము. మనము ఇబ్బందుల నుండి పారిపోతుంటాము,

మనం భాధ్యతల నుండి పారిపోతుంటాము, మనము——మనమందరము అలా చేయడానికి మొగ్గుచూపుతాము. మనము——మనము నిలబడి మరియు దానిని ఎదుర్కోడానికి బదులు దాని నుండి పారిపోడానికే మనం ఎక్కువగా మొగ్గుచూపుతాము. చూడండి, మనం కేవలం, మనం——మనం——మనల్ని మనం ఒక పారిపోతున్న స్థితిలో కనుగొంటాము.

కొన్నిసార్లు మనం పని నుండి పారిపోడానికి మొగ్గుచూపుతున్న స్థితిలో మనల్ని మనం కనుగొంటాము. మనకు పని చేయాలని అనిపించదు, మనము పని చేయాలని కోరుకోము. కొంతమంది ప్రజలైతే పని చేయకుండానే తమ జీవనం సాగించవచ్చని అనుకుంటారు. అయితే, చీమను గమనించడం ద్వారా, మనం ఇక్కడ సమాధానాన్ని కనుగొనవచ్చని చెప్పినది సొలోమోను, అని నేను అనుకుంటున్నాను.

47 మీకు తెలుసా, ఒక చిన్న చీమ, వారు నాతో ఇలా చెప్తుంటారు (ప్రతీ) చీమ పనిచేసి మరియు దాచుకోకపోతే, ఇక ఆ చీమ శీతాకాలంలో, తినలేదు కూడా. కాబట్టి, ప్రతియొక్కరూ పని——పని చేయవలసియున్నది.

48 మనం చేయవలసిన అనేక కార్యములను మనం కలిగియున్నాము, మనము ఎదుర్కోవలసిన ఎంతో బాధ్యతను మనం కలిగియున్నాము. ప్రతియొక్కరూ ఒక నిర్దిష్టమైన బాధ్యతను ఎదుర్కోవలసియున్నారు.

49 నీవు——నీవు పెళ్ళి చేసుకోడానికి, నీ భార్యను ఎన్నుకునేటప్పుడు, లేదా నీ భర్తను ఎన్నుకునేటప్పుడు, నీవు——నీవు ఒక బాధ్యతను తీసుకోవలసియున్నది. మరియు పిదప మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకోవలసియున్నది...బహుశా మీరు ఒక ఇంటిని నిర్మిస్తారు; అది ఒక అందమైన గృహమైయుండవచ్చును. మరియు పిదప, గుర్తుంచుకోండి, ఒక పెండ్లియైన స్త్రీ గా, పిల్లల్ని పెంచవలసిన బాధ్యత గురించి మీరు ఆలోచించవలసియున్నారు. మరియు ఆ అందమైన, నున్నని గోడలపైన వారి చిన్న, మురికి చేతుల ముద్రలు పడబోతున్నాయని మీరు ఆలోచించవలసియున్నారు. ఆ తర్వాత మీ పిల్లలను చదివించే బాధ్యత మీకున్నది. వారికి బట్టలు మరియు భోజనమును సమకూర్చే బాధ్యత మీకున్నది.

50 ప్రతీది ఒక బాధ్యతయైయున్నది. మరియు బాధ్యతలు మనకు తటస్థించినప్పుడు, వాటినుండి తప్పించుకోవడం చాలా సులభంగానే ఉంటుంది. మరియు వివాహము కూడా, అన్ని విధాలుగా, ఒక బాధ్యతేనని మనము కనుగొంటాము.

51 చివరికి, అనేకసార్లు, మనము ఇట్లు కనుగొంటాము...ఇది చెప్పడానికి కష్టంగా ఉంటుంది, కానీ ఇది సత్యమైయున్నది, అదేమిటంటే సేవకులు, అనేకసార్లు, వారు దానిని ఎదుర్కున్నప్పుడు దేవునియొక్క వాక్యము కొరకు నిలబడవలసిన బాధ్యత నుండి తప్పించుకుంటారు. వారు ఆ బాధ్యత నుండి తప్పించుకుంటారు. దేవుని వాక్యముయొక్క సత్యము మానవులకు ముఖాముఖిగా తేబడినప్పుడు, మనము...సహజముగా చివరిదాకా దానిని తప్పించుకోడానికి మనము మొగ్గుచూపుతాము.

52 పైన అక్కడున్న నా మేనల్లుడితో నేను ఇందాకే మాట్లాడాను. అతడు ఒక క్యాథలిక్కు అయ్యున్నాడు, మరియు అతడు...మరియు కొన్ని సంవత్సరాల క్రితం

ఇక్కడే, నేను ఆ అబ్బాయికి, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము ఇచ్చాను, మరి అతడు ఎవరో ఒక అమ్మాయితో కలిసి మరియు క్యాథలిక్కుగా మారాడు. మరియు అతని తల్లి అక్కడ మరణిస్తున్నప్పుడు నేను ఆమె చెయ్యి పట్టుకొనియున్నాను. ఆమె నాతో చెప్పిన, ఆఖరి మాటలు ఏమిటంటే, "మెల్విన్ ను జాగ్రత్తగా చూసుకో." మరియు అతడు కలలు కంటూనే ఉన్నాడు. అతడు అసలు...గడచిన వారము, ప్రతీ, ప్రతీ రోజు, అతడు కలలు కంటూనే ఉన్నాడు. "బిల్ మామయ్యా, నేను మీ సంఘములోకి వచ్చేవాణ్ణి, మరియు నీవు అక్కడ నిలబడి ప్రసంగిస్తూ ఉంటావు. నేను ఒప్పుకోలు చేయడానికి పరుగెత్తి వచ్చేవాణ్ణి. నాకు మెలుకువ వచ్చేది," అని చెప్పాడు. అతడు ఇట్లన్నాడు, "నేను——నేను తప్పైయున్నాను."

నేను ఇట్లన్నాను, "మెల్విన్, దానికి ఎటువంటి అనువాదము నీకు అవసరంలేదు. నీవు ఉండాల్సిన చోటు అదేయైయున్నది." అది నిజము. చూశారా?

53 అయితే బాధ్యతలను ఎదుర్కోడానికి, దానిని చేయడానికి, కొన్నిసార్లు అది మన చర్మమునే ఒలిచివేస్తుంది. ఒక తండ్రిగా, బాధ్యతను ఎదుర్కోడానికి, మీ బిడ్డను దెబ్బలు కొట్టాల్సివస్తుంది. ఆ చిన్న పిల్లలు, వారిని మీరు అలా కొట్టాలనుకోరు. కానీ ఒక తండ్రిగా లేదా ఒక తల్లిగా, ఆ బిడ్డను పెంచే బాధ్యతను మీరు ఎదుర్కోవలసియున్నారు, ఎందుకంటే, "బెత్తము వాడకపోతే మీరు మీ కుమారుణ్ణి పాడుచేయుదురు" అని బైబిలు గ్రంథము చెప్పినది. మరియు ప్రపంచములో ఉన్న ప్రతీ మానసిక వైద్యుని దృష్టిలో కూడా అది ఇంకను సరియైనదానిగా ఉన్నది. అది ఇంకను దేవుని సత్యముగా నిలిచియున్నది. దానిని గనుక ఎక్కువగా పాటించియుంటే, ఈనాడు ప్రపంచములో మనకు ఉన్నంత బాలనేరము మరియు అటువంటివి, మరియు నైతిక హీనత మనకు ఉండేది కాదు. కానీ, చాలా కాలం క్రితమే, గృహమును గూర్చిన ఆ బంగారు నియమము బద్దలు చేయబడినది, మరియు వారు తమ పిల్లలను తమకిష్టమొచ్చినదానిని చేయనిస్తున్నారు.

54 అయితే నేను చెప్పినట్లుగా, చివరికి సేవకులు కూడా, వారు సత్యముతో ముఖాముఖిగా ఎదురుపడతారు, మరియు పిదప వారు దానినుండి దూరముగా వెళ్ళిపోతారు. చూశారా, వారు——వారు అసలు...వారు——వారు ఎదుర్కోడానికి ఇష్టపడనట్టిది ఏదో ఉన్నట్లుగా అగుపిస్తున్నది.

55 అనేకసార్లు ప్రజలు నా దగ్గరకు వచ్చి, ఇట్లంటారు, "సహోదరుడా బ్రెన్హామ్, అది సరియని నాకు తెలుసు, కానీ నేను గనుక దానిని చేస్తే, వారు నన్ను సంఘములో నుండి వెలివేస్తారు." అయితే ఏంటి? మీరు దానిని చేయకపోతే పైన అక్కడ, వారు మిమ్మల్ని వెలివేస్తారు. కాబట్టి మీరు, ఎక్కడో ఒక దగ్గర వెలివేయబడవలసియున్నారు, చూడండి. కాబట్టి మీరు దానినుండి పరుగెత్తుచు మరియు, "మంచిది, నేను ఇక్కడికే వెళ్తాను. నేను తిరిగి అక్కడికి వెళ్ళను," అని చెప్పే బదులు, మీరు దానిని ఎదుర్కోడమే మంచిది. తిరిగి వెళ్ళండి, నిశ్చయంగా, దానిని ఇంకొంచెము వినండి.

లేఖనములను పరిశోధించండి. యేసు ఇట్లు చెప్పాడు, "లేఖనములను పరిశోధించండి, వాటియందు నిత్యజీవము కలదని మీరు అనుకుంటున్నారు

కదా, మరి అవే నా గురించి సాక్ష్యమిస్తున్నాయి." కానీ ప్రజలు దానిని ఎదుర్కోరని మనము కనుగొంటాము.

56 దేవునియొక్క సన్నిధిలోనికి, తీసుకురాబడి, మరియు దేవుడు ఒక వాగ్దానము చేసినప్పుడు, దేవుడు దానిని నెరవేర్చడానికి బద్ధుడైయున్నాడని చూస్తారు. మరియు ఆయన ఆ వాగ్దానమును నెరవేర్చినప్పుడు, అప్పుడు ఆ ఘడియయొక్క వర్తమానముతో నిలబడాల్సిన బాధ్యతను ఎదుర్కోడానికి ప్రజలు భయపడుతున్నారు. మనం దానిని అంతటా కనుగొంటాము.

57 లూథరన్లైన మీ విషయమేమిటి? లూథర్ నీతికరణతో వచ్చినప్పుడు అతని సత్యమును ఎదుర్కోడానికి ఎంతమంది లూథరన్లు, లేదా ఎంతమంది ప్రజలు భయపడ్డారు? దానికి మీరు ఏమి ఫణంగా పెట్టాల్సివచ్చిందో చూడండి, బయటకు వచ్చి యేసుక్రీస్తును ఒప్పుకొని మరియు—మరియు ఒక—ఒక లూథరన్ గా మారడానికి, బహుశా మీ స్వంత జీవితమునే ఫణంగా పెట్టాల్సిన అవసరం వచ్చియుండవచ్చును.

58 మెథడిస్టులైన మిమ్మల్ని చూడండి, అది ఏ విధంగా ఉండేది కదా, మీ అందరినీ పరిశుద్ధ-గుండ్రాళ్ళు అని అన్నారు. అది మీకు తెలుసని నేను అనుకుంటున్నాను. మరియు వారు ఆత్మయొక్క ప్రభావం క్రిందకు వచ్చి, మరియు ముందుకు వెనుకకు ఊగేవారు. మరియు వారికి—వారికి "ఆ కుదుపులు" కలుగుతున్నాయని వారు చెప్పేవారు. ఆ మెథ—...వారు, కాదు, వారు పెంతెకొస్తులు కాదు; వారు మెథడిస్టులు, అనేక సంవత్సరాల క్రితమైయున్నది. మరియు వారు కుదిపివేయబడినట్లు చేసేవారు, మరియు ఊగిపోయేవారు, మరియు దేవుని శక్తిక్రింద పడిపోయేవారు. మరియు వారు కళ్ళుతిరిగి పడిపోయారేమోనని అనుకొని, వారు వారి ముఖాలపై నీళ్ళు జల్లి, మరియు విసనకర్రలతో వారికి గాలి ఊపేవారు. మరియు, ఇప్పుడు, మీరు పరిశుద్ధ-గుండ్రాళ్ళ గుంపుగా పరిగణించబడ్డారు. కానీ మీరు, మీ తల్లిదండ్రులు, దానిని స్వీకరించాల్సి వచ్చింది, సత్యమును మరియు వాస్తవాలను ఎదుర్కోవాల్సివచ్చింది, లేదా దానిని త్రోసివేయాల్సివచ్చింది.

59 భాషలు మాట్లాడటము, మరియు ఆత్మ వరములు సంఘములోనికి తిరిగి రావడముతో, పరిశుద్ధాత్మ బాప్తిస్మము వచ్చినప్పుడు, వరముల పునరుద్ధరణను స్వీకరించిన మీ పెంతెకొస్తుల విషయము ఏమిటి? అంతెందుకు, మెథడిస్టులు మిమ్మల్ని వెలివేయాలనుకున్నారు, మరియు వారు వెలివేశారు కూడా. అయితే మీరు దానిని ఎదుర్కోవలసి వచ్చింది. అది మీరు తప్పక ఎదుర్కోవాల్సిన ఒక విషయమైయున్నది.

యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము గూర్చిన విషయము, బయటకు వచ్చి, మరియు అది సత్యమని మీరు చూసినప్పుడు, దాని గురించి ఏమిటి? మీరు దానిని ఎదుర్కోవలసియున్నది, లేదా దాని విషయంలో ఏదో ఒకటి చేయవలసియున్నది.

మీరు ఒక బాధ్యతను కలిగియున్నారు, ప్రతీ ఒక్కరూ బాధ్యతను కలిగియున్నారు, మరియు మీరు ఈ విషయములను ఎదుర్కోవలసియున్నారు. మంచిది.

60 మరియు పిదప ఈ దినములో, మీరు చూస్తున్నప్పుడు, ఇప్పుడు సంభవించడాన్ని మనము చూస్తున్న ఈ సంగతుల గురించి దేవునియొక్క వాక్యము ఈ వాగ్దానములను చేసియుండగా, దానిని ఎదుర్కోడానికైనా లేదా దాని నుండి దూరంగా వెళ్ళడానికైనా మనము బాధ్యతను కలిగియున్నాము. మీరు---మీరు కేవలం మధ్యస్థంగా ఉండలేరు. దాని గురించి మీరు ఏదో ఒకటి చేయవలసియున్నారు. ఏదో---ఏదో ఒక నిర్ణయము తీసుకోబడవలసియున్నది.

మీరు ఆ సంఘద్వారము నుండి లోపలికి వచ్చి మరియు మీరు లోపలికి వచ్చిన అదే వ్యక్తిలాగా బయటకు వెళ్ళలేరు. మీరు దేవునికి ఇంకా దూరమైనా అయ్యారు, లేదా మరింత దగ్గరైనా అయ్యారు, మీరు లోపలికి వచ్చి లేదా బయటకు వెళ్ళిన ప్రతీ సారి అంతే.

61 ఓ, ఈ సంగతులను తప్పించుకోవడం ప్రజలకు ఎంత సులువు కదా! మరియు రేపు రాత్రి మనము మన ప్రధాన కూడికలోనికి వెళ్ళడం మొదలుపెట్టినప్పుడు మనము వీటి గురించి ఆలోచించాలని నేను కోరుతున్నాను, అదేమిటంటే మీరు దీనిని గమనించాలని నేను కోరుతున్నాను, ఏదైనా ఎదురైనప్పుడు మీరు గనుక--- దాని విషయంలో ఒక ప్రశ్న ఉందంటే, దాని విషయంలో ఒక ప్రశ్న ఉందంటే, తప్పక ఒక జవాబు ఉండవలసియున్నది.

62 ఉదాహరణకు, ఇట్లనుకుందాము, నేను పశ్చిమానికి వెళ్ళబోతున్నానని నేను చెప్తే, మరియు మీరు నాకు ఇటు వైపు చూపించారనుకోండి. మంచిది, మొదటి విషయమేమిటో మీకు తెలుసా, నేను నేరుగా నా గురిని దాటి వెళ్ళిపోతాను, అప్పుడు నేను ఎక్కువగా---నేను ఉత్తరపశ్చిమం వైపున ఉంటాను. సరి, ఎవరైనా నాకు ఇటు వైపు చూపిస్తే, మరియు నేను అటువైపు వెళ్తే ఏమిటి? నేను మరలా నా గురిని దాటి వెళ్తాను; అప్పుడు నేను నైరుతి వైపున ఉంటాను. మంచిది, పశ్చిమము ఎటువైపు అనే ఒక ప్రశ్న ఉన్నంతకాలం, ఎక్కడో ఒక దగ్గర ఒక సూటియైన జవాబు ఉండవలసియున్నది.

మరియు బైబిలు సత్యముల గురించి, ఈ ప్రశ్నలు మనకు ఎదురైనప్పుడు, తప్పకుండా ఎక్కడో ఒక దగ్గర ఒక సరియైన జవాబు ఉండవలసియున్నది. అది నిజము. అది తప్పకుండా ఉండవలసియున్నది.

63 మరియు ఒక విషయము ప్రదర్శించబడుటను మనము చూసినప్పుడు, నేను ఇట్లనుకుంటాను, కేవలం దానినుండి దూరంగా పరుగెత్తి, "ఆహ్, బుద్ధిహీనత! అటువంటి ఒకదానిని నేను నమ్మలేను. నేను దానిని నమ్మలేను," అని చెప్పే బదులు, మీరెందుకని బైబిలును తీసుకొని, మరియు కూర్చొని మరియు దానిని ఎదుర్కోరు? దానిని అధ్యయనం చేయండి. మీరు ఇప్పుడు ఇక్కడ కూడికలో ఉన్నారు, దీనిని పరిశీలించండి. మీయంతట మీరే, దీనిని, వాక్యముతో పోల్చి చూడండి. వాక్యమును, వాక్యముతో పరిశీలించండి. అది సత్యమును చెప్పేటట్లు చేయడానికి అదొక్కటే మార్గము. మరియు ఆదికాండము నుండి ప్రకటన వరకు, అది తప్పకుండా సత్యమును చెప్పవలసియున్నది.

64 క్రీస్తు పూర్తి బైబిలుయొక్క ప్రత్యక్షతయైయున్నాడు. ఆయనలో, అనగా క్రీస్తులో, సర్వపరిపూర్ణత ఉన్నది. బైబిలులోని సమస్త ప్రవచనములయొక్క

నెరవేర్పు షరతులు లేకుండా పూర్తిగా ఆయనయందు నెరవేరినది, ఎందుకనగా ఆయన శరీరములో ప్రత్యక్షపరచబడిన దేవుడైయున్నాడు.

65 ఇప్పుడు ఏదేమైనా, మనం ఈ సంగతులను కనుగొన్నప్పుడు, అవి మన ముందు ఉంచబడి మరియు మనము ఒక కూడికకు వచ్చి, మరియు దేవుని శక్తి కదలాడుతూ మరియు కార్యములను చేయడాన్ని, మరియు సహజాతీతమైన కార్యములను చేయడాన్ని చూసి, మరియు అవి ప్రదర్శించబడటాన్ని చూసి, మరియు బైబిలు గ్రంథములో చూసి మరియు అది ఈ ఘడియ కొరకు వాగ్దానము చేయబడినదని చూసినప్పుడు; అప్పుడు మనము ఆ కార్యములను చూసినప్పుడు, అప్పుడు మనం దానిని అంగీకరించే బాధ్యతను కలిగియున్నాము, వ్యక్తిగతంగా మనము అంగీకరించడం అని, నా ఉద్దేశ్యము.

66 ఇప్పుడు, చాలామంది ప్రజలు సానుభూతి చూపిస్తారు, చాలామంది ప్రజలు అది సరియైనది అని చెప్తారు. కానీ అది—అది దానిని...మీరు బాధ్యత కలిగియున్నది ఆ విషయానికి కాదు. నేను చెప్పినట్లుగా, ఒకవేళ...

67 నేను ఒక యవ్వనస్థుడనైయుండి, మరియు వివాహము చేసుకోడానికి, ఒక భార్య కొరకు వెదకుతున్నట్లైతే ఏంటి; మరియు ఒక స్త్రీగా ఉండటానికి ఏమేమి అవసరమని నేను అనుకున్నానో ఆ ప్రతీ అర్హతకు సరితూగిన ఒక అమ్మాయి ఇక్కడ నిలబడినదనుకోండి. ఏమిటీ, నైతికంగా ఆమె ఒక రాణియైయున్నది, మరియు అందముగా ఉన్నది, మరియు—మరియు ఒక చక్కని వ్యక్తిత్వము కలిగియున్నది, ఒక నిజమైన క్రైస్తవురాలైయున్నది, నాకు ఒక మంచి భార్యగా ఉండటానికి ఏమి అవసరమని నేను అనుకున్నానో, అట్టి ప్రతీ గుణలక్షణమును కలిగియున్నది. ఆమె పరిపూర్ణముగా ఉన్నదని, ఆమె ఖచ్చితంగా సరియైయున్నదని నేను ఎంతగా చెప్పినా గానీ, నేను ఆమెను మరియు ఆమె నా భార్యగా ఉండటంతో నాకు వచ్చే బాధ్యతను అంగీకరించేవరకు కూడా ఆమె నాది కాదు.

68 ఈ వర్తమానముతో కూడా అది సరిగ్గా ఆ విధంగానే ఉన్నది. "అది సరియైయున్నది, లేదా ఇది, అది, లేదా ఆ మరొకటి," అని మీరు చెప్పవచ్చును. మరియు, "నేను దానికి సానుభూతి చూపిస్తున్నాను, దానిని సత్యమని నేను నమ్ముతున్నాను," అని చెప్పవచ్చును. కానీ మీరు తప్పకుండా దానిని అంగీకరించవలసియున్నారు; మరియు అది మీలో భాగమవ్వవలసియున్నది, మరియు మీరు దానిలో భాగమవ్వవలసియున్నారు. మీరు...అప్పుడు, అది మీదవుతుంది.

69 నీవు ఎన్నుకున్న ఈ ఫలానా స్త్రీని నీవు వివాహము చేసుకున్నప్పుడు, అప్పుడు మీరు...మీరు ఒక్కటైయున్నారు.

మరియు క్రీస్తుతో మీరు ఆ విధంగానే ఉంటారు. ఆయన ప్రత్యక్షపరచబడి మరియు వాస్తవము చేయబడటాన్ని మీరు చూసినప్పుడు, అప్పుడు మీరు ఆయనలో భాగమైయున్నారు, మరియు ఆయన మీలో భాగమైయున్నాడు. మరియు, మీరు కలిసి, ఈ వర్తమానములో భాగమైయున్నారు.

70 ఓ, ఈ దినపు యోనాలవలన, ఎన్ని సంఘశాఖ ఓడలు తర్షీషుకు వెళ్తున్నాయో, అవి తొమ్మిది వందలు, లేదా ఎన్నో ఉన్నాయి, సులువైన మార్గమును

తీసుకునే ఓడలైయున్నవి. దానిని ఎదుర్కోడానికి ఇష్టపడటంలేదు.

అన్యుల దగ్గరకు వెళ్ళే ఆ విషయమును ఎదుర్కోడానికి, యోనా ఇష్టపడలేదు. "మీరు పశ్చాత్తాపపడకపోతే, నలభై రోజుల్లో మీరు నశించిపోతారు" అనే ఆ కఠినమైన వర్తమానమును తీసుకెళ్ళడానికి అతడు ఇష్టపడలేదు. దానిని చేయడానికి అతడు అసహ్యించుకున్నాడు. మరియు, "ఆ అన్యులు, వారు నాకేమి చేస్తారో చెప్పలేము," అని అతడు అనుకున్నాడు. కానీ అతడు దానిని ఎదుర్కోవలసివచ్చింది. చూశారా? అయితే అతడు సులువైన ఓడను తీసుకొని మరియు తర్షీషుకు వెళ్ళాడు, ఆ ఓడ లోతట్టు భాగమునకు వెళ్ళి నిద్రపోయాడు; సులువైన దారిని ఎంచుకున్నాడు.

71 ప్రజల ధోరణి అలాగుంటుంది, సులువైన మార్గమును ఎన్నుకోవడం ప్రఖ్యాతిగాంచిన దారిని ఎన్నుకోవడం. ప్రతి ఒక్కరూ మీ భుజమును తట్టి మరియు మీరొక మంచి వ్యక్తి అని చెప్తుండే మార్గమును తీసుకోవడం సులువుగా ఉంటుంది, మీ గురించి, "ఇదిగో ఇతడు ఫలానా-ఫలానా వ్యక్తియైయున్నాడు మరియు ఫలానావాడు" అని చెప్పగా, మరి లోకము మీ వైపు చూస్తుంది. అటువంటి ప్రాఖ్యాతిగాంచిన మార్గములో వెళ్ళడం తేలికగా ఉంటుంది.

కానీ ఎప్పుడైతే మీరు భిన్నమైనదానిని చేయాల్సివస్తుందో, ఎప్పుడైతే మీరు ఏది సత్యమని ఎరిగియున్నారో అటువంటి మీ విశ్వాసము పక్షమున నిలబడాల్సివస్తుందో అప్పుడు, అక్కడే కష్టమైన భాగము ఉన్నది, అక్కడే, సరిగ్గా అక్కడే అసలైన చిక్కు వస్తుంది.

72 ఓ, మనం ఆ పాత పాటను తరచుగా పాడినట్లు:

> సముద్రం మీద ప్రయాణం చేస్తుండగా అది నిశ్చలముగా ఉన్నప్పుడు,
> యెహోవాయొక్క గొప్ప బాహుబలమునందు నమ్మికయుంచడం ఎంత సులువుగా ఉంటుందో.

కానీ, ఓ, ఆ అలలు ఎగసిపడటం మొదలవ్వనివ్వండి, ఆ గాలి వీచి అలలను కొట్టి పైకి ఎగసిపడేలా చేయనివ్వండి, అప్పుడు నీవేమి చేస్తావు?

73 ఒకసారి, నాకు చెప్పబడిన విధంగా ఉన్నది, ఒక స్త్రీ చెప్పినది. ఆ వెనుక గుర్రపుబగ్గీ రోజుల్లో, చర్చి నుండి తిరిగి వెళ్తున్నప్పుడు, ఆమె బగ్గీలో ఉండగనే ఆ గుర్రము పరుగెత్తుతూ ఉన్నదని ఆమె చెప్పినది. "నీవేమి చేశావు?" అని నేను అడిగాను.

74 అందుకామె, "ఆ కళ్ళెం తెగిపోయేవరకు నేను ప్రభువునందు నమ్మికయుంచాను" అని చెప్పింది. సరి, అసలు ప్రభువును నమ్మాల్సిన సమయము అప్పుడేయైయున్నది, ప్రతీ---ఆ కళ్ళెం తెగిపోయిన తర్వాతేయైయున్నది. ఆ కళ్ళెం తెగిపోయేంతవరకు కూడా నీవు దానినే నమ్ముకుంటున్నావు. అవును.

75 మరియు కావున మనం వెళ్ళడానికి మనకు అనేక సులువైన మార్గములు ఉన్నాయని మనము కనుగొంటాము, తర్షీషుకు వెళ్తున్న ఓడలు, ఎందుకంటే అది సులువైనది, బాధ్యతలు లేనిదైయున్నది. సమస్తమూ సులువుగా వస్తుంది, మీకు అన్నీ సమకూరుతాయి; అందరూ మిమ్మల్ని ఇష్టపడతారు. మరియు, ప్రతీయొక్కరు, మీరు ఒక---మీతో ఎవ్వరూ విభేదించరు; మీరు ఎవరితో

విభేదించరు. ఇప్పుడు, అది గనుక ఒక మసిబట్ట కాకపోతే మరేంటి! అది నిజము. అవును, ఎటుబడితే అటు త్రిప్పబడతారు! ఏంటీ, ఎవరైనాసరే, నీవు ఎవరివనేది, మరియు నీవు దేనికొరకు నిలబడుతున్నావనేది నాకనవసరం...వాస్తవానికి, మీరు సరియని నమ్ముతున్నదాని కొరకు మీరు నిలబడితే చక్కని-ఆలోచనాపరులైన ప్రజలు మిమ్మల్ని గొప్పగా ఎంచుతారు. నిజము. ఏవరైనా అనవసరం...

76 మీరు ఒక స్త్రీని తీసుకోండి, ఆమె ఎంతో ఆకర్షణీయంగా ఉండకపోవచ్చును, మరియు ఆమె ఎలాగైనా ఉండవచ్చును; కానీ ఆ స్త్రీ గనుక స్త్రీతత్వపు నియమాల కొరకు నిలబడితే, ఆమె గనుక ఒక గౌరవప్రదమైన స్త్రీగా నిలబడితే; మరియు ఒక పురుషుడు అతనిలో రవ్వంతైనా మగతనము ఉంటే, అతడు ఆమె పక్షాన నిలబడతాడు. ఖచ్చితంగా. తాము ఒక విషయాన్ని సత్యమని నమ్మి మరియు తాము సరియని అనుకునే విషయం కొరకు నిలబడేవారు, వారు కలిగియుండే ఆ——ఆ గుణమును మనము అభినందిస్తాము.

77 ఎంతో బలహీనులు-స్థిరత్వము లేనివారు, ఈనాడు చాలామంది క్రైస్తవులు అదేయైయున్నారు, వారికి వెన్న-పూత పూయబడి మరియు మొదలగువాటితో ఎంతగా మభ్యపెట్టబడ్డారంటే, వారు చేయవలసిందల్లా, ఒక సంఘములో చేరి, ఎక్కడో ఒకదగ్గరికి వెళ్ళి, ఒక పుస్తకములో వారి పేరు నమోదు చేసుకొని, లేదా మరేదో చిన్న కార్యమును చేసి, పైకి-కిందకి దూకి, కేకలు వేసి, లేదా——లేదా అటువంటిదేదో చేయడమేనని అనుకుంటారు, మరియు దానిని క్రైస్తవ్యమని అంటారు.

క్రైస్తవ్యం అనేది, ఈ ప్రస్తుత లోకములో...దేవుని కొరకు జీవిస్తున్న, అనుదిన, కరుకైన జీవితమైయున్నది. అది హృదయములో దేవునియొక్క అగ్ని మరియు దేవునియొక్క ప్రేమ మండుతూ ఉండటమైయున్నది, అది మిమ్మల్ని మండించి మరియు మిమ్మల్ని బయట ప్రజల మధ్యకు నడిపించి, మరియు వారిని క్రీస్తు తట్టునకు త్రిప్పేలా చేస్తుంది. బాధ్యతలంటే అవి.

78 అయితే లోకము వెళ్ళే మార్గములో వెళ్ళడం తేలికగా ఉంటుంది. నది పారుతున్న వైపే వెళ్ళడం తేలికగా ఉంటుంది.

బయట అక్కడికి వెళ్ళి మరియు ఆ నదిలో, మీ పడవలో కూర్చోండి. మీరు మీ తెడ్డులను పట్టుకొని మరియు నది ప్రవాహమునకు వ్యతిరేకమైన దిశలో వెళ్ళడం ప్రారంభించండి; ఎంతో సమయం కాకముందే, అది మీకు కష్టమైపోతుంది. కానీ మీరు ఒక్కసారి ఆ తెడ్డులను వదిలేయండి మరియు మీరు ఎంత వేగముగా ఆ చెట్లను దాటుకుంటూ, క్రిందకు వెళ్ళిపోతారో గమనించండి, అయితే మీరు ఎక్కడికి వెళ్తున్నారో చూడండి!

సంగతులు సులువుగా తేలుతున్నప్పుడు, గుర్తుంచుకోండి, మీరు ఆ దిగువున ఉన్న ఒక విధమైన, ఒక——ఒక గొప్ప జలపాతములోకి వెళ్తున్నారు. మీరు ఆ లోయవైపునకు వెళ్తున్నారు, మరియు ఎంతో సమయం పట్టదు గానీ మీరు ఆ లోయలోకి పడిపోతూ ఉంటారు. కేవలం లోకముతో, సులువుగా, అది వెళ్తున్న మార్గములో తేలుతూ ఉంటే అలాగే అవుతుంది, మీకు అది వద్దు. లేదు, అయ్యా. అయితే మీరు తప్పకుండా బాధ్యతను-...మీ బాధ్యతను అంగీకరించాలి.

79 ఇప్పుడు, మీరు దానిని నమ్ముతారు, మరియు మీరు ఒక-...మీరు అది సత్యమని అనుకుంటారు.

80 మరియు ఈ రోజు దేవుడు మనకిచ్చిన బాధ్యత, ఈ వర్తమానమును తీసుకురావడమైయున్నది! మరియు నేను వృద్ధుడనవుతుండగా, మరియు నా రోజులు తక్కువ అవుతున్నాయని నేను ఎరిగియుండగా, నేను ముందెన్నటికంటే ఇప్పుడు ఎంతో అధికమైన బాధ్యత నాపై ఉన్నట్లుగా భావిస్తున్నాను. చొచ్చుకొని ముందుకు సాగడం, మనము ఖచ్చితంగా దానిని చేయవలసియున్నాము! మనం వెళ్ళే ప్రతి చోట, మనం అసలైన పనిని మొదలుపెట్టి, మరియు వర్తమానమును అందించవలసియున్నాము; మరియు యేసుక్రీస్తు వస్తున్నాడని ప్రజలకు చెప్పవలసియున్నాము, ఆయన దేవుడైయున్నాడని మరియు ఆయన త్వరలో వస్తున్నాడని చెప్పవలసియున్నాము. ప్రభువు రాకడ తప్ప లోకములో ఒక్క——ఒక్క నిరీక్షణైనా మిగిలిలేదు.

81 ప్రభువుయొక్క దూత వచ్చినప్పుడు నాతోపాటు పైన అక్కడ ఉన్న కొందరు స్నేహితుల వైపు చూస్తున్నాను...ఇక్కడ కూర్చొనియున్న ఈ అబ్బాయిలు పైన అక్కడ అది ఎక్కడ జరిగిందో ఆ స్థలమును కనుగొన్నారని నేను నమ్ముతున్నాను. మరియు ఆ రోజు ప్రభువు, సహోదరుడు వుడ్ తో ఏమి చెప్పాడో ఒకసారి గుర్తుచేసుకోండి. ఆ కొండ పైకి ఎక్కుతున్నాము. మరియు——మరియు అతని భార్య అనారోగ్యంతో ఉంది గనుక, అతడు ఏడుస్తూ ఉన్నాడు. మరియు ప్రభువు ఇట్లు చెప్పాడు, "ఆ రాయిని తీసుకొని మరియు దానిని గాలిలోకి విసిరి, మరియు '**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**,' అని పలుకు." మరియు నేను దానిని చేశాను. మరియు సహోదరుడు వుడ్ ఒక సాక్షిగా ఇక్కడ కూర్చొనియున్నాడు.

82 మరియు, "సహోదరుడా వుడ్, కొద్ది సమయములోనే ఏదో జరగడాన్ని నీవు చూడబోతున్నావు," అని నేను చెప్పాను. మరియు ఆ మరుసటి దినమే, మేము అక్కడ నిలబడియుండగా, మేమందరము కలిసి ఉన్నాము...మరియు వారిలో చాలామంది ఈ రాత్రి సరిగ్గా ఇక్కడ నిలబడియున్నారు.

83 ఒక యవ్వన బోధకుడు అక్కడున్నాడు, మరియు అతడు ఒక...నేను గమనించాను...ఆ ముందురోజు రాత్రే నేను అతణ్ణి కలిశాను. అతడు మా శిబిరములో ఉన్నాడు. అతడు మాతో కలిసి ఉండటానికి వచ్చాడు. మరియు అతడు నాతో చెప్పాడు, అతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, బయట ఇటువంటి చోట, నీవు దర్శనాలు చూస్తావా?"

84 అందుకు నేను ఇట్లు చెప్పాను, "చూస్తాను, అయ్యా. కానీ నేను వాటినుండి దూరంగా ఉండటానికి, కొద్దిగా విశ్రాంతి తీసుకోడానికి బయట ఇక్కడికి వస్తుంటాను." అతడు ఇట్లన్నాడు, "సరి." నేను ఇట్లన్నాను, "నేను——నేను...ఖచ్చితంగా, బయట ఇక్కడ ఆయన నాకు సంగతులను చూపిస్తాడు." మరియు నేనింకా ఇట్లన్నాను, "అక్కడ ఆ ఏడుగురు దూతలు ప్రత్యక్షమైనది, సరిగ్గా ఇక్కడున్న ఆ పర్వతం మీదుగానేయైయున్నది."

అతడు ఇట్లన్నాడు, "అవును, నాకు అర్థమవుతుంది." ఇంకా ఇట్లన్నాడు, "క్యాలిఫోర్నియాలో జరిగిన మీ కూడికకు స్పాన్సర్ చేసినవారిలో నేను ఒకడిని."

నేను ఇట్లన్నాను, "మంచిది, దానిని తెలుసుకోవడం నాకు సంతోషంగా ఉంది."

85 మరియు మేము అక్కడ నిలబడియుండగా, సరిగ్గా అప్పుడే నేను తిరుగగా భారీ-ఖాయంగల ఒక వైద్యుడు అతని కళ్ళలోకి చూడటం నేను చూశాను, మరియు అతడు, "నీవు ఆ కన్నును కోల్పోబోతున్నావు, ఎందుకంటే దానిలో ఎలర్జీ ఉన్నది. మరియు నేను దానికి రెండు సంవత్సరాలుగా వైద్యం చేశాను, మరి నీవు ఆ కన్నును కోల్పోబోతున్నావు," అని చెప్పడాన్ని నేను విన్నాను.

నేను ఇట్లన్నాను, "నీవు నన్ను ఆ ప్రశ్నను అడగడానికి కారణం ఏమిటంటే, నీవు ఆ కన్నును కోల్పోబోతున్నావని నీ వైద్యుడు నీకు చెప్పాడు."

మరియు అతడు, "అది నిజము" అని చెప్పాడు, మరియు అతడు ఆ విధంగా చూశాడు.

86 మరియు అతని తల్లి తన మేజోళ్ళలో ఒకదానిని తీసివేసి మరియు తన పాదమును బయటకు చాపడాన్ని నేను చూశాను, ఆమె కాలి వ్రేళ్ళ మధ్యన, మరియు ఆమె కాలుపై అంతటా చిన్న కణితులు వ్రేలాడుతున్నాయి, మరియు ఆమె ఇట్లన్నది, "నీవు గనుక సహోదరుడు బ్రెన్హామ్ గారిని కలుస్తే, దీని నిమిత్తము ప్రార్థించమని ఆయనతో చెప్పు."

నేను ఇట్లన్నాను, "మీ అమ్మ తన చేతిని---తన కాలును ఆ విధంగా చాపి, మరియు ఆమె---ఆమె తన కాలి వ్రేళ్ళ మీద, మరియు ఆ విధంగా అంతటా చిన్న కణితులను కలిగియున్నది, మరియు 'సహోదరుడు బ్రెన్హామ్ గారితో ప్రార్థన చేపించు' అని చెప్పినది."

అతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అది సత్యము."

87 నేను వెనుకకు చూశాను. మరియు నేను చూసినప్పుడు, అతడు అక్కడ నిలబడి, ఎంతో ప్రకాశవంతమైన కళ్ళతో, ఆ విధంగా, నా వైపు చూడటం నాకు కనబడినది. ఈ చలికాలములో నేను అతణ్ణి కలిశాను; శిబిరములో ఉన్న ఎవరికంటెను అతడు ఎంతో మెరుగైన కళ్ళను కలిగియున్నాడు. ప్రభువు అతణ్ణి స్వస్థపరిచాడు మరియు అతణ్ణి బాగుచేశాడు.

88 నేను అక్కడ నిలబడియుండగా, ప్రభువు ఇట్లు చెప్పాడు, ఏమి జరుగబోతున్నదో నాకు చూపించాడు. "తీర్పు పశ్చిమ తీరమును తాకబోవుచున్నది." మరియు ఆయన ఇట్లు చెప్పాడు, "అక్కడికి, ఆ చలిమంట ప్రక్కకు రమ్ము."

89 మరియు నా చేతిలో ఒక పార ఉన్నది; నేను అక్కడికి నడిచి వెళ్ళాను. మరియు సహోదరుడు రాయ్ రాబర్సన్, అతడు ఇక్కడ మనందరికీ తెలుసు. నాకు తెలిసినంతవరకు, ఈ రాత్రి అతడిక్కడ లేడు; అతడు బయట అక్కడ ఆరిజోనాలో ఉన్నాడు. అతడు ఇక్కడ ధర్మకర్తలకు అధ్యక్షుడైయున్నాడు, మరియు అతడు ఒక మాజీ సైనికుడని నాకు తెలుసు. మరియు ఏదో జరుగనైయున్నది; అది నిజంగా అందమైన, నిశ్చలమైన ఒక ఉదయము, పొద్దున దాదాపు పది గంటలవుతున్నది. అక్కడున్న అబ్బాయిలు, మేము పది లేదా పన్నెండుమంది ఉన్నాము, డేరాలను తీస్తూ మరియు పందులను ఒలుస్తున్నాము, మరియు మొదలగునవి చేస్తూ ఉన్నాము. కాబట్టి మేము---నేను అక్కడికి వెళ్ళాను, నేను ఇట్లన్నాను, "రాయ్,

దాక్కో, త్వరగా. ఏదో జరుగబోతున్నది." నేను ఇంకా అతనికి పూర్తిగా చెప్పనేలేదు. అయితే సరిగ్గా నేను అక్కడికి వెళ్ళిన సమయానికి...

మరియు ఆకాశములనుండి దిగివస్తూ దేవుని సుడిగాలి వచ్చి, మరియు ఉరుమువంటి శబ్దమును చేసినది, ఆ పర్వతాలను కుదిపివేసినది, నా తల నుండి ఐదు అడుగుల ఎత్తులో, ఆ పర్వతములోకి దూసుకెళ్తూ, దాని చుట్టూర అడ్డంగా నరికివేసినది, మరియు ఆ బండలు ఎగిరి అవతలకు పడుతుండగా, ఆ చెట్ల అంచులన్నీ నరికివేయబడినవి. ఆకాశములోనికి వెళ్ళి, మరియు మరొక పెద్ద బాప్తిస్మముతో మరల క్రిందకు దిగి వచ్చినది, మరియు ఆ పర్వతములోకి దూసుకెళ్తూ చుట్టూ నరికివేసి, మరియు ఆ విధంగా ఆ బండలు బయటకు ఎగిరిపడేటట్లు చేసినది. ఆ విధంగా మూడు సార్లు చేసి, మరియు పిదప ఆకాశములోనికి వెళ్ళిపోయినది.

మరియు సహోదరుడు బ్యాంక్స్ నా దగ్గరకు వచ్చి, "నిన్న నీవు చెప్పినది ఇదేనా?" అని అడిగాడు.

అందుకు నేను, "అవును, అయ్యా, అది ఖచ్చితంగా ఇదే" అని చెప్పాను. చూశారా?

90 మరియు అది జరిగిన రెండు రోజుల తర్వాత, పైన అక్కడ, అలాస్కా, దాదాపు మునిగిపోయినది. మరియు ఆ పశ్చిమ తీరమంతటా, ఉరుములు మరియు భూభాగములో కదలికలు, మరియు అటువంటివన్నీ జరుగుతున్నాయి. మరియు ఈ దినములలో ఏదో ఒక రోజు అది సముద్రగర్భమునకు వెళ్ళబోతున్నది. అవును. అది ఏమిటి? మనము ప్రభువు రాకడ యొక్క ఘడియలో జీవిస్తున్నాము.

91 మనము ఇజములు మరియు మొదలగునవి లేవడాన్ని చూస్తున్నాము, మరియు ఈ భిన్నమైన సంగతులన్నిటినీ చూస్తున్నాము, దీనికి ఒక సత్యమైన జవాబు ఉండవలసియున్నదని మనకు తెలుసు.

ఇప్పుడిక్కడ దేశములో ప్రజలు, గుహలలోకి మరియు అటువంటివాటిలోకి వెళ్తున్నారు, "మరియు మార్చి 16న" అని అంటున్నారు, దానిని మీరు వార్తాపత్రికలో చదివారు, "ప్రభువు వస్తున్నాడు" అని అంటున్నారు. అది ఆ విధంగా లేదని మీకు తెలుసు.

"ఆ నిమిషమైనను ఆ ఘడియయైనను ఎవరికి తెలియదు," అని యేసు చెప్పాడు.

92 మనము ఇటువంటివాటన్నిటినీ, మరియు జరుగుతున్న సంగతులను చూస్తుండగా, ఎక్కడో ఒక దగ్గర ఒక సత్యమైన జవాబు తప్పక ఉండవలసియున్నది. ఒక సత్యము తప్పక ఉండవలసియున్నది. ఒక, తూర్పు; మరియు ఒక, పశ్చిమము ఉన్నది; అయితే ఒక, ఆగ్నేయం, మరియు ఉత్తరపశ్చిమము, లేదా ఇంకొకటేదో కూడా ఉన్నది. అయితే సమస్యకు, ఎక్కడో ఒక దగ్గర, ఒక సత్యమైన జవాబు ఉండవలసియున్నది. [టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]

93 దీనిని తప్పించుకోవడమా? మనము దేవుని కుమారుని రాకడ ఘడియల్లో జీవిస్తున్నామని మనము ప్రజలకు చెప్పవలసియున్నాము. మనము—మనము

గమనించవలసియున్నాము మరియు (దేవుడు) ఎల్లప్పుడూ, కదలాడుతూ, మానవుడికి ఒక సరియైన జవాబునివ్వడానికి సిద్ధంగా ఉంటున్నాడు.

94 అది ఎల్లప్పుడూ ఆ విధంగానే ఉండినది. మనుష్యునిలో అది——అది అలాగే జరిగినది, ఏదెను తోటలో, ఆదాము మొదలుకొని, మానవుడు ఎల్లప్పుడూ బాధ్యతను తప్పించుకొని దేవుని నుండి దూరంగా వెళ్ళిపోయాడు. ఆదాము ఏదెను తోటలో ఉన్నప్పుడు, అతడు తన ఎంపికను చేసుకునే బాధ్యత యొద్దకు వచ్చినప్పుడు, అతడు దేవునితో నిలిచియుంటాడా లేదా అతడు తన భార్యతో వెళ్తాడా? అతడు ఆ నిర్ణయము తీసుకునే బాధ్యత-...అతడు ఆ నిర్ణయమును తీసుకోవలసియున్నాడు, ఆ——ఆ బాధ్యత అతనిపై ఉన్నది. అతడు తన భార్య చెప్పినదానినైనా లేదా దేవుడు చెప్పినదానినైనా తీసుకోవలసియున్నాడు. మరియు అతడు తన భార్య మార్గములో వెళ్ళడానికి ఎంపిక చేసుకున్నప్పుడు, మరియు అతడు దానిని చేసినప్పుడు, అప్పుడు అతడు తనయొక్క అసలైన స్థితిని కోల్పోయాడు. మరియు ప్రపంచమంతటినీ చావునకు లోనయ్యేటట్లు చేశాడు, అతడు ఆ బాధ్యతను తీసుకోవాల్సివచ్చినప్పుడు, లేదా అతని భార్య కనుగొన్నటువంటి, విరుద్ధమైన ఒక క్రొత్త వెలుగును అతడు స్వీకరించినప్పుడు అతడు ఆ విధంగా చేశాడు.

ఓ దేవా! దాని గురించి ఆలోచించండి. వారు పాటించాలని దేవుడు వారికి కేవలం ఎనిమిది లేదా పది మాటలను చెప్పాడు. "అయితే ఆ వృక్షము నుండి మీరు అసలు తిననే తినకూడదు." వారు పాటించాల్సినదంతా అది మాత్రమే. మరియు అంత కొద్ది వాక్యమే అయినా కూడా, వారు దానిని బ్రద్దలు చేశారు.

అప్పుడు ఆదాము దానిని ఎదుర్కోవాల్సివచ్చింది, "నేను——నేను నా భార్య ఏమి చేయమని చెప్పిందో దానిని చేస్తానా, లేదా నేను దేవుడు ఏమి చేయమని చెప్పాడో దానిని చేయాలా?" మరియు అతడు బుద్ధిపూర్వకముగా బయటకు వెళ్ళిపోయాడు. అతడు బాధ్యతను తీసుకోవలసియున్నది. అది మానవజాతీయంతటినీ మరణములోనికి పడవేసినది.

95 పిదప ఆ మరొక ఆదాము వచ్చాడు, ఆయన క్రీస్తైయున్నాడు, ఆయనవంటివాడు ఎన్నడూ లేడు! ఆయన దేవుడు కాదని ఎవరైనా అంటారా? ఆయనయొక్క ప్రత్యేకత ఆయన దేవుడని ఋజువు చేసినది. ఆయనవలె ఎన్నడూ ఏదియు జీవించలేదు. ఆయన తనదైన ఒక ప్రపంచములో జీవించాడు. ఆయన ప్రకృతిసంబంధమైన, పాపపూరితమైన మానవుని పరిధికి ఆవల జన్మించాడు. హల్లెలూయా! ఆయన శరీరధారిగా చేయబడిన సృష్టికర్తయైయున్నాడు.

ఆయన నిలబడిన చోట ఎవడు నిలబడగలడు? ఆయనలాగా ఎవడు మాట్లాడినాడు? ఆయన చెప్పిన సంగతులను ఎవడు చెప్పగలడు? ఆయన చేసిన కార్యములను ఎవడు చేయగలడు? ఆయనయొక్క ప్రత్యేకతయే ఆయన దేవుడని ఋజువు చేసినది. ఆయన చేసినదానిని చేయగల ఒక ప్రవక్తయైనా గాని లేదా మరేదైనా గాని ఎన్నడూ లేదు; ఆయన మృతులను సమాధిలోనుండి పిలువగలవాడైయున్నాడు, ఆకాశములను మూసివేయగలవాడైయున్నాడు, మరియు తాను కోరిన దేనినైనా చేయగలవాడైయున్నాడు. ఆయన దేవుడైయున్నాడు. ఆయన స్థానములో అసలు ఎవడు నిలబడగలడు?

ఎవడు? ఆయన ఆ పరిపూర్ణమైన, అమర్త్యమైన దేవుడు, శరీరధారియై మనమధ్య నివసించడము గాక ఇంకేమైయుండగలడు!

96 ఆయనకు సాటియైనది ఏదియు లేదు. ఆయన తనదైన ఒక ప్రపంచములో జీవించాడు. ఆయనలాగా ఏ మనుష్యుడు ఎన్నడూ మాట్లాడలేదు. ఆయన అసలు తన నోరు తెరచి మాట్లాడితే, అది మిగతా అందరినుండి భిన్నంగా ఉండేటట్లు, దానిలో ఏదో విషయమున్నది. ఆయన కేవలం ఒక సాధారణమైన మానవుడని ఎవరో అన్నారు; నేను దానిని ధిక్కరిస్తున్నాను. ఆయన దేవుడైయున్నాడు. ఆయన అదేయైయున్నాడు. ఏలయనగా, ఆయనలాగా ఏ మనుష్యుడు ఎన్నడూ మాట్లాడలేదు, ఆయనలాగా ఏ మనుష్యుడు మాట్లాడలేడు, ఎందుకంటే ఆయన శరీరధారియైన సజీవ వాక్యమైయున్నాడు, దేవుని సంపూర్ణతయొక్క వ్యక్తీకరణయైయున్నాడు.

97 ఆ ప్రవక్తలు వారి వర్తమానమును కలిగియున్నారని, నేను ఒప్పుకుంటాను. అప్పుడు వారు వాటిని కలిగియున్నారు; ఇప్పుడును వారు వాటిని కలిగియున్నారు. అయితే దైవత్వముయొక్క సంపూర్ణత శరీరమందు, అక్కడ ప్రత్యక్షపరచబడినది. ఆయన ప్రత్యేకమైనవాడు, మరియు ఆయనే ఆ సమస్యను ఎదుర్కోవాల్సివచ్చింది. ఆయన కలిగియున్న ఆయనయొక్క గొప్ప శక్తులన్నిటితో, ఆయన ఖచ్చితంగా ప్రపంచమునకు రాజైయుండేవాడు. ఆయన రాజైయుంటాడు; మరియు ఆయన, ఆయనయొక్క పరిశుద్ధులకు, ఆయన ఇప్పుడే రాజైయున్నాడు.

98 ఆయన అక్కడ నిలబడ్డాడు. ఒక చేప ఎక్కడ నాణెమును మ్రింగినదో కూడా ఎరిగియుండి; ఏ మానవుడు బీదవాడిగా, తన తలవాల్చుకోడానికైనా చోటు లేనివాడిగా ఉంటాడు? ఏ వ్యక్తి, ఏ మానవుడు, నీటితో నిండిన ఆ పెద్ద పాత్రలను తీసుకొని మరియు వాటిని ద్రాక్షరసముగా మార్చగలిగియుండి మరియు తన తలవాల్చుకోడానికైనా స్థలము లేకుండా ఉండగలడు? ఆయన తన చేతికి అప్పజెప్పబడిన బాధ్యతలను ఎదుర్కోవాల్సివచ్చింది. ఒకడు చనిపోయి నాలుగు రోజులు గడిచి మరియు కుళ్ళిపోయిన తర్వాత కూడా, సమాధిలోనుండి అతడిని ఏ మానవుడు లేపగలుగుతాడు?

ఆయన తనసుతాను రక్షించుకోలేడా? నిశ్చయంగా, ఆయన రక్షించుకోగలడు; కానీ ఆయన గనుక రక్షించుకున్నట్లైతే, ఆయన మనల్ని రక్షించియుండేవాడు కాదు. ఆయన బాధ్యతలను ఎదుర్కోవాల్సివచ్చింది, మరది వాక్యమునకు అయన చూపిన విధేయత వలనైయున్నది! మరి, ఆదాము అవిధేయత చూపించాడు, మరియు అతడు తేలికైన మార్గమును, తర్షీషుకు వెళ్ళే మార్గమును ఎంచుకున్నాడు. కానీ యేసు తన కొరకు తాను ఒక వధువును తెచ్చుకొనుటకు, నీనెవెకు వెళ్ళే మార్గమును, అన్యుల యొద్దకైన మార్గమును ఎంచుకున్నాడు. ఆయన దానిని చేసినందుకు, ఈ రాత్రి నేను సంతోషిస్తున్నాను. మనము ఆయనకు చెందియున్నాము అనే వాస్తవాలను, మనము ఎదుర్కోవలసియున్నాము. లోకమును తొలగించివేయండి. ఆమేన్!

99 దేవుని యెదుట ఒక బాధ్యతను కలిగియున్న ప్రతియొక్కరూ, దానిని ఎదుర్కోవలసియున్నారు. ఉదాహరణకు, మనం, నోవహును తీసుకుందాము. అతడు ఎదుర్కోవాల్సివచ్చినది. నోవహు, మోషే, ఏలీయా, మరియు మిగతా ప్రతీ కాలములో ఉన్న మిగతావారందరూ, ఆ బాధ్యతను ఎదుర్కోవాల్సివచ్చినది.

మరియు వారు దానిని చేయాల్సివచ్చినది, అయితే ఆ ఘడియలో వారు పంపబడినది ఆ కారణము కొరకేయైయున్నది.

100 తనయొక్క విజ్ఞానశాస్త్ర కాలములో నోవహును చూడండి, అసలు విజ్ఞానశాస్త్రపరంగా లేని ఒకదానిని అతడు ఎలా ఎదుర్కోవాల్సివచ్చిందో చూడండి. ఏంటీ, అది విజ్ఞాశాస్త్రపరమైనదిగా ఉండడానికి ఒక్క కారణము కూడా లేదు...చూడండి, లేదా, అది విజ్ఞానశాస్త్రపరమైనది కాదు. ఏంటీ, ఆకాశమునుండి వర్షము కురువబోతున్నదని వారు చెప్పారు. ఆకాశము నుండి ఒక్క చుక్క వర్షమైనా ఎన్నడూ కురువలేదు. ఇప్పుడు, అతడు దానిని ఎదుర్కోవాల్సివచ్చినది. వర్షం కురువబోతున్నదని దేవుడు చెప్పాడు. మరియు పిదప అతడు...

101 మీరు గనుక, "నేను దానిని నమ్ముతున్నాను," అని చెప్పి, మరియు ఎటువంటి క్రియ చేయకపోతే, అప్పుడు క్రియలు లేని విశ్వాసము మృతమైయున్నది. సరిగ్గా వర్తమానములాగానే ఉన్నది, "నేను దానిని నమ్ముతున్నాను," అని మీరు చెప్పి, దాని ప్రకారంగా ప్రవర్తించనట్లైతే, అది మీకు ఏమి మేలు చేస్తుంది? చూశారా? నోవహు తాను దేని గురించి మాట్లాడుతున్నాడో దానిని నిర్ధారించడానికి, అతని సుత్తె తీసుకొని పనిచేయడానికి వెళ్ళాడు మరియు ఒక ఓడను నిర్మించాడు. మనము కూడా, దానినే చేయవలసియున్నాము. మనము మన క్రియల ద్వారా, మన విశ్వాసాన్ని ఋజువు చేయడానికి, మనము పనిచేయవలసి యున్నాము. మన విశ్వాసాన్ని మన క్రియలే ఋజువు చేస్తాయి.

102 మోషే దానిని చేయవలసివచ్చినది, మరియు ఏలీయా దానినే చేయవలసివచ్చినది. ప్రతీ ప్రవక్త తన కాలములో నిలబడి మరియు ఈ బాధ్యతలను ఎదుర్కోవలసివచ్చినది. అయితే వారిలో చాలామంది యోనాలాగా చేయలేదు. అతడు పారిపోయాడు; వారు పారిపోలేదు.

103 గమనించండి, "దానికి వ్యతిరేకముగా కేకవేయుము." ఓ, మై! విషయం అదేయైయున్నది. "దానికి వ్యతిరేకంగా కేక వేయుము," అంశము అదేయైయున్నది. మరదే ముఖ్యమైన భాగమైయున్నది.

ఊరకే అక్కడికి వెళ్ళి మరియు వారితో ఇట్లు చెప్పు, "హే, అబ్బాయిలు నేను కూడా మీతో చేరడానికి వచ్చాను. మీకు తెలుసా, నేను ఏమి చేస్తానో మీకు నేను చెప్పాలనుకుంటున్నాను. నేను ఇక్కడ ఒక చిన్న విషయమును కలిగియున్నాను నేను దానిని ఒక...దానిని ఉపయోగించి మనందరినీ ఒక్కటిగా చేర్చి, మరియు *దీనిని, దానిని, లేదా మరొకదానిని* చేయగలనని నేను నమ్ముతున్నాను."

అయితే, అది ఈ విధంగా ఉన్నది, "దానికి వ్యతిరేకంగా కేకవేయుము," మీరు దేనికైనా వ్యతిరేకంగా కేక వేయాల్సివచ్చినప్పుడైయున్నది. ఇప్పుడు, అతడు అక్కడున్న ప్రతీదానికి వ్యతిరేకంగా కేకవేయవలసి యున్నది; పట్టణానికి వ్యతిరేకంగా కేక వేయాలి, వారు చేసే పనులకు వ్యతిరేకంగా కేక వేయాలి, వారి సంఘానికి వ్యతిరేకంగా కేక వేయాలి, వారి ప్రవక్తలకు వ్యతిరేకంగా కేక వేయాలి, వారి సేవకులకు వ్యతిరేకంగా కేక వేయాలి, వారి యాజకులకు వ్యతిరేకంగా కేక వేయాలి. "దానికి, ఆ విషయమంతటికీ వ్యతిరేకంగా కేక వేయాలి! దానికి వ్యతిరేకంగా కేక వేయాలి!"

104 నోవహు తన కాలమునకు వ్యతిరేకంగా కేక వేశాడు. నిశ్చయముగా, అతడు తన కాలముయొక్క సంఘములకు వ్యతిరేకంగా కేక వేశాడు.

మోషే నిస్సందేహముగా తన——తన కాలానికి వ్యతిరేకంగా కేక వేశాడు; ఆ ప్రజలకు, యాజకులకు, మరియు మొదలగువారికి వ్యతిరేకంగా కేక వేశాడు. అతడు అరణ్య మార్గమంతటిలో కూడా కేక వేస్తూనే ఉన్నాడు. ప్రతీ కూడలిలో, అతడు కేక వేశాడు, నిరంతరము ప్రజలకు కేకవేసి చెప్తూనే ఉన్నాడు.

ఏలీయా తన కాలములో ఎటువంటి గుర్తింపు లేనివాడు, ఎందుకనగా అతడు ఆ కాలమునకు వ్యతిరేకంగా కేకవేసాడు. నిశ్చయంగా అలా చేశాడు.

105 బాప్తిస్మమిచ్చు యోహాను తన కాలములో పెద్దగా గుర్తింపు లేనివాడు. అతడు తన కాలమునకు వ్యతిరేకంగా కేక వేశాడు. అతడు రాజుతో చెప్పాడు, ఆ—— ఆ దేశముయొక్క అధిపతితోనే చెప్పాడు; అతడు——అతడు తన సహోదరుని భార్యను పెండ్లి చేసుకున్నాడు. ఒక ఉదయమున, అతడు వివాహము మరియు పరిత్యాగము మీద బోధించాల్సివచ్చినది. కాబట్టి అతడు దానికి వ్యతిరేకంగా కేక వేశాడు, "నీవు ఆమెను ఉంచుకొనుట న్యాయము కాదు," అని చెప్పాడు. దానికి ఫలితంగా, తర్వాత, అతని తల నరికివేయబడినది, కానీ అతడు మాత్రం కేక వేశాడు మరియు అతని విధినిర్వహణకు తగినట్టుగా నిలబడ్డాడు.

అతడు తర్షీషుకు వెళ్ళే ఓడను ఎక్కలేదు, మరియు, "మంచిది, హేరోదూ, నేను నీతో ఏకీభవిస్తాను. అది మంచిదే. ఆమె ఒక మంచి స్త్రీ యనీ, ఆమె నీకు ఒక మంచి భార్యగా ఉంటుందని నీవు అనుకున్నంతకాలము, అలాగే కొనసాగు," అని చెప్పలేదు. ఓ, కనికరము, ఆ మసిబట్టలు! మీరు చూడండి, అవును, ప్రతీ చిన్న విషయమూ, హమ్! ఏంటీ, అది కేవలం మురికి పల్లెములను తుడిచేది తప్ప ఇంకేమీ కాదు.

106 అయితే, గమనించండి. యోహాను ఆ విధంగా లేడు. అతడు నేరుగా దానిని ఎదుర్కొన్నాడు. అతడు ఇట్లన్నాడు, "నీవు ఆమెను ఉంచుకొనుట న్యాయము కాదు." అవును, అయ్యా, మరియు అతడు దానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు.

107 వారు పరుగెత్తలేదు. యోహాను పారిపోలేదు. వారు నిలబడి వాస్తవాలను ఎదుర్కొన్నారు. మోషే పారిపోడానికి ప్రయత్నించాడు, యోనా లాంటి ఒకడు, కానీ దేవుడు అతణ్ణి వెనుకకు తీసుకొనివచ్చాడు. వారిలో అనేకులు దాని నుండి దూరంగా వెళ్ళడానికి ప్రయత్నించారు; వారు ప్రారంభించేవారు...

కానీ, చూడండి, దేవుడు గనుక మిమ్మల్ని పిలిచినట్లైతే, మరియు మీరు గనుక దేవుడు ఈ వర్తమానములో ఉన్నాడని నిశ్చయత కలిగియున్నట్లైతే, మిమ్మల్ని వెనుకకు త్రిప్పేది ఏదీ ఉండదు. అది యోనాను ఆపలేదు. లేదు, అయ్యో.

108 పూర్వకాలపు ఆమోసు, కేకవేశాడు, ఇట్లన్నాడు, "సింహము గర్జించగా, భయపడనివాడెవడు? మరియు దేవుడు మాట్లాడగా, ప్రవచింపనివాడెవడు?" దేవుడు మాట్లాడి మరియు ఒక ఫలానా కార్యము జరుగుతుందని చెప్పినప్పుడు, మరి అది సరిగ్గా అక్కడే జరుగుతున్నప్పుడు, ప్రవచించకుండా ఎవడు ఉండగలడు?

109 ఒక సింహము గర్జిస్తే, అందరూ భయపడతారు, అవును, అయ్యా, అడవిలో ఒక సింహము గర్జించడాన్ని మీరు ఎన్నడైనా వింటే తెలుస్తుంది. బయట అక్కడ

ఆ బోనులలో, ఈ పెంపుడు సింహాలు, ఇవి మియావ్ అనడం మీరు వినవచ్చును, కానీ మీరు ఒక అసలైన, అడవి సింహము ఒక్కసారి ఒక్క గర్జన చేయడాన్ని వినవలసియున్నారు. కొండల మీదనుండి చిన్న బండలు, ఐదు వందల గజాల దూరం వరకు ఎగిరిపడతాయి. ఆ ఊపిరితిత్తులలో అంత బలం ఎక్కడినుండి వస్తుందో నేను చూడగోరుతున్నాను. మరియు అది దాని తలను జులిపి, దాని జూలును దులుపుకుంటుంది; నేను అటువంటిదానిని ఎన్నడూ వినలేదు...అది దాని ఊపిరితిత్తులలో నుండి అంత పెద్దగా గర్జించినప్పుడు అది ఆ లోయగుండా ప్రతిధ్వనిస్తుంది. ఎవడు భయపడకుండా ఉండగలడు?

వారు ఇట్లుంటారు, మీరెన్నడైనా ఒక సింహముచేత చంపబడితే, అది నొప్పివేయదు. అది మిమ్మల్ని పట్టుకునే లోపే, అది మీరు భయముతో చనిపోయేలాగా చేస్తుంది. చూశారా, మీరు దానిని గమనించలేరు. అది ఆ గొప్ప భయంకరమైన గర్జనతో మిమ్మల్ని భయపెడుతుంది, మరియు కనురెప్పపాటున ఆది మీ మీద పడుతుంది.

110 అతడు ఇట్లన్నాడు, “సింహము గర్జించగా, భయపడనివాడెవడు? మరియు దేవుడు పలుకగా, ప్రవచించనివాడెవడు?” దేవుడు ఏదైనా చేయడాన్ని మీరు చూసినప్పుడు, మీరు ఇట్లుంటారు...“మీరు ఒక ప్రవక్త కాకపోవచ్చును...” యోనా ఇట్లన్నాడు...“నేను ఒక ప్రవక్త కాకపోవచ్చును, లేదా ఒక ప్రవక్త కుమారుణ్ణి కూడా కాకపోవచ్చును. కానీ దేవుడు పలుకగా, ప్రవచించకుండా ఎవడు ఉండగలడు?”

111 నేను ఒక ప్రవక్తను కాకపోవచ్చును, నేను ఇది, అది, లేదా ఆ మరొకటి కాకపోవచ్చును. దేవుడు ఏదైనా చేయడాన్ని నేను చూసినప్పుడు, మరియు నేను దానిని ఇక్కడ వాక్యములో చూసినప్పుడు, మరియు ఆయన దానిని వాగ్దానము చేసినప్పుడు, ఎవడు నిశబ్దంగా ఉండి మౌనముగా ఉండగలడు? నిశ్చయంగా, ఆయన దానిని చేశాడు.

112 అలాగే మనము కూడా మతసిద్ధాంతములు మరియు ఇక్కడున్న ఈ సహవాసములు, మరియు తర్షీషుకు వెళ్ళేవాటి వెనుక దాగుకొనియుండలేము. మనము ఆ సహవాసములతో పాటు వెళ్ళగోరడంలేదు.

113 కానీ అనేకులు, ఆదాము వలె, అదే కార్యమును చేస్తారు, దేవుడిని ఎదుర్కోడానికి, వేరే ఏదో మార్గమును కనుగొనడానికి ప్రయత్నిస్తారు, మరియు—మరియు ఒక ప్రత్యామ్నాయమును తయారుచేయడానికి ప్రయత్నిస్తారు. వారు తప్పును తెలుసుకున్న తర్వాత, సత్యమునకు ఎదురుపడినప్పుడు, నేరుగా తన భార్యతో కొనసాగి మరియు దేవుడు అతనికి ఏమి చేయవద్దని చెప్పాడో సరిగ్గా దానినే చేశాడు. అతడు నేరుగా అలాగే వెళ్ళి మరియు ఎలాగైనా, దానిని చేశాడు. మరియు అతడు తననుతాను దిగంబరిగా కనుగొన్నాడు, ఆమె మరియు అతడు, ఏదెను తోటలో తమనుతాము ఆ విధంగా కనుగొన్నారు. వారి కన్నులు తెరువబడినవి. అప్పుడు, ఏది తప్పో ఏది సరియైనదో వారికి తెలిసినది. మరియు పిదప దానితో తననుతాను చుట్టుకోడానికి, అతడు ఒక ప్రత్యామ్నయమును కనుగొనడానికి ప్రయత్నించాడు.

ఇప్పుడు, ఈనాడు మనము చేసేది కూడా సరిగ్గా అదేయైయున్నది, ఒక

సాకు, ఇట్లాంటాము “సరి, నేను నీకు చెప్తున్నా కదా, ఒకవేళ అది ఇక్కడ ఉండియుంటే,” లేదా, “ఒకవేళ ఇది,” లేదా, “ఒకవేళ, ఒకవేళ, ఒకవేళ!” అది కేవలం...చూశారా? కానీ మీరు దానిని ఎదుర్కోవలసియున్నారు. అది తప్పైనా సరియైనదైనా దానిని ఎదుర్కోవలసియున్నారు. మరియు అది సరియైనదైతే, మనము దానితోనే నిలిచియుందాము. అది తప్పైతే, దాని నుండి దూరంగా వెళ్ళిపోదాము. అంతే. ఏమిటి...సరియైనది ఏదో కనుగొనండి. మీరు ఇక ఎంతమాత్రమూ వేచియుండవద్దు. సత్యము ఏమిటో మరియు సరియైనది ఏమిటో మనము కనుగొందాము, మరియు దానితో నిలిచియుందాము. అది సత్యమని మనకు తెలుసు.

114 ఇప్పుడు, ఈనాడు మనము ఏమి కనుగొంటామంటే మన ప్రజలు ఎంతగానో...సంఘములలోనుండి యథార్థతంతా బయటకు వెళ్ళిపోయినట్లు అగుపిస్తున్నది. నేను...ఆ...

115 ఈ సంఘానికి వచ్చే ఒక ప్రశస్తమైన సహోదరియొక్క ఇంటిలో మేము నివసిస్తున్నాము. బహుశా ఆమె ఈ రాత్రి ఇక్కడ కూర్చునియుండవచ్చును. మరియు ఆమె దానిని...ప్రజలకు అద్దెకు ఇస్తుంది. మరియు ఆ స్థలము విషయములో, మేము ఆ స్థలమును కలిగియుండటానికి అనుమతించే విషయంలో ఆమె మాతో ఎంతో చక్కగా వ్యవహరించినది. మరియు నేను ఆమె పేరును చెప్పవచ్చు, కానీ నేను ఆ విధంగా చేయడం ఆమెకు నచ్చకపోవచ్చును. మరియు ఆమె మాతో ఎంతో చక్కగా ఉన్నది, మంచిది, మేము నిశ్చయంగా ఆమెను బహిర్గతం చేయాలనుకోవడంలేదు. అయితే ఆమె ఎంతో, ఎంతో ప్రియమైన స్త్రీ గా ఉండినది. మరియు ఆ ఇంట్లో, ఒక ప్రక్కన ఒక టీవీ ఉన్నది. మేము ఒక చిన్న, రెండు పోర్షన్ల ఇంటిని, తీసుకున్నాము.

నాకు ఒక పెద్ద కుటుంబమున్నది, మరియు యవ్వన పిల్లలున్నారు, మరియు మేము...మరియు మీకు—మీకు తెలుసు కదా, మరియు వారికి పరుపులు, మరియు అటువంటివన్నీ కావలసియున్నవి. మరియు అన్నీ పైన కుప్పగా చేయబడినవి, మరియు మనం లోపలికి రావడానికి మరియు బయటకు వెళ్ళడానికి, దీని గుండా మరియు దాని గుండా వెళ్ళవలసియుంటుంది.

116 మరియు పిదప అక్కడ వారు ఒక టీవీని కలిగియున్నారు. మరియు ఈ టీవీలో, ఆదివారము ఉదయమున, దానిలో వచ్చిన ఏదో ఒక భక్తి-గీతాన్ని, ఈ పిల్లలు చూశారు. మరియు, మీకు తెలుసా, ఎక్కడో ఒక దగ్గర స్పష్టంగా నిర్ధారించబడే ఒక అసలైన క్రైస్తవ్యము గనుక లేకపోతే; క్రైస్తవ్యము అని పిలువబడుచున్నదానిని చూడటానికి, అది—అది మిమ్మల్ని దాదాపు సిగ్గుపడేటట్లు చేస్తుంది. ఇంకేంటి, దానిలోనుండి యథార్థతంతా బయటకు వెళ్ళిపోయినట్లు అగుపిస్తున్నది. ఏంటి, వారు, వారు...ఏమిటి, వారు అక్కడ నిలబడి మరియు పిడికిలి బిగించి మరియు అక్కడ, ఒకరినొకరు కొట్టుకుంటూ, మరియు పాటలు పాడటానికి మరియు అటువంటివన్నీ చేయడానికి ప్రయత్నించడం అది అసలు భయంకరముగా ఉంది; మరియు ఒక నావికుడు కూడా వేయనటువంటి చెత్త జోకులను వేస్తూ, మరియు అన్నిరకాల మాటలను మాట్లాడుతుంటారు, మరియు వెకిలిచేష్టలు చేస్తూ

తమకిష్టమొచ్చినట్లు చేస్తుంటారు. మీకు తెలుసా, క్రైస్తవ్యముయొక్క పవిత్రత దాని స్థానమును కోల్పోయినట్లు అగుపిస్తుంది.

117 ఇప్పుడు, నేను సంఘానికి వెళ్ళి మరియు—మరియు సంఘకాపరి అక్కడికి వచ్చి మరియు ఒక స్విమ్మింగ్ బీ ఉండబోతుందని ప్రకటించడాన్ని చూశాను. మరియు ఈ స్నానపు వస్త్రాలు ధరించుకున్న స్త్రీలందరూ, వారందరూ బయట అక్కడికి వెళ్తున్నారు. వారు, ఈ స్త్రీలు; ఈత పోటీలు కలిగియుండబోతున్నారు. మరియు వారు ఒక—ఒక విధమైన పార్టీని కలిగియుండబోతున్నారు, మరియు వారు ఎక్కువ కోడి మాంసమును ఫ్రై చేసుకొని, మరియు బంకో ఆటను ఆడి, మరియు—మరియు అటువంటివన్నీ చేయబోతున్నారు. నాకైతే, అది క్రైస్తవ్యములో నుండి అసలైన యథార్థను తీసివేస్తున్నట్లుగా ఉన్నది; అసలు దేనినైనా అనుమతించేస్తున్నారు.

118 ఇక్కడికి వస్తుండగా, నేను చూశాను, మేము ఈ విధంగా కనుగొన్నాము... మీకు తెలుసు కదా, అక్కడున్న ఆ వేడి ప్రాంతములో కంటే, ఇక్కడున్న ఈ చలి ప్రాంతములోనే, మన సహోదరీలలో ఎక్కువమంది పొట్టిలాగులను వేసుకోవడాన్ని మనము కనుగొంటున్నాము. చూడండి, అది సత్యము. ఎక్కడైతే చాలా వేడిగా ఉంటుందో అటువంటి ఆ చోట, వాటిని ధరించుకునేవారు ఎక్కువమంది లేరు. కానీ ఎక్కడైతే—ఎక్కడైతే చల్లగా ఉంటుందో, అటువంటి ఈ ప్రాంతములోనే, వారు—వారు వాటిని ధరించుకుంటున్నారు. చూడండి, అది, దానిని చేస్తున్నది దయ్యమని వారు గ్రహించడంలేదు. చూశారా? ఇప్పుడు, అది సౌకర్యముగా ఉండటం కొరకేయైతే, అది మీకు సహాయకరంగా ఉండటానికైతే, అది భిన్నంగా ఉండేది. ఒక పురుషుడైతే, అది ఒక పురుషుని మీద చాలా అసహ్యంగా ఉంటుంది, అయితే—అయితే అది ఒక పురుషుడైతే మీరు—మీరు అసలు పట్టించుకోరు. కానీ, ఒక స్త్రీ, ఆమె—ఆమె శరీరము పవిత్రమైనది, మరియు ఆమె దానిని ఆ విధంగానే ఉండనివ్వవలసియున్నది. మరియు చూడటానికి...

119 ఈనాడు ప్రజలను, మీరు చూడవచ్చును. రెండు ఆత్మలు ఉన్నాయి. మరియు వాటిలో ఒకటి పరిశుద్ధాత్మ; మరొకటి అపవిత్రాత్మ, మరియు ఒకరు వాటిచేత నియంత్రించబడతారు. మరియు ఆ రెండూ భక్తిగలిగినవే. ఇప్పుడు, అవును, అదే వింతైన భాగము, ఆ రెండు భక్తి కలిగినవే. ఏశావు మరియు యాకోబువలె ఉన్నది, ఇద్దరూ భక్తి గలవారే; కయీను మరియు హేబెలువలె ఉన్నది, ఇద్దరూ భక్తి గలవారే; యూదా మరియు యేసువలె ఉన్నది, ఇద్దరూ భక్తిగలవారే, ఇద్దరూ భక్తిగలవారే. మరియు ఈనాడు మనము దానిని చూస్తున్నట్లుగా, ఇరువైపులా, భక్తిగలవారే. చూడండి, అది అదే ఆత్మయైయున్నది. ప్రజలు మరణిస్తారు, కానీ ఆత్మ మరణించదు. అది కొనసాగుతూనే ఉంటుంది, ఇరువురూ భక్తిగలవారే.

వారిలో ఒకరు పరిశుద్ధాత్మతో నింపబడతారు, అది వారు జీవించవలసియున్నటువంటి జీవితమును జీవిస్తుంది, మరియు దైవికముగా మరియు యథార్థముగా నడుచుకుంటుంది. ఒక రూపాయి కోసం వారు మిమ్మల్ని కొట్టరు, మరియు వారు—వారు మీకు సహాయము చేయడానికి, యథార్థంగా వారు చేయగలిగే ప్రతిదానిని చేస్తారు. మరియు ఇతర...వీరు ఎంతో మంచిగా ఉంటారు.

మరియు ఇతరులు, దానికి భిన్నంగా ఉండటాన్ని మనము కనుగొంటాము. మరి, అయినను, ఆ రెండూ భక్తిగల ఆత్మలే, ఆ రెండూ; ఒకటి, పరిశుద్ధాత్మ; మరియు ఆ మరొకటి, ఒక అపవిత్రాత్మ. మరియు మీరు గమనించినట్లైతే, అది, మతమును కలిగియున్నామని చెప్పుకుంటూ కూడా, వారు మిమ్మల్ని ఎగతాళి చేస్తారు మరియు మిమ్మల్ని పరిశుద్ధ-గుండ్రాళ్ళు అని పిలుస్తారు. వారు తాము చేయగల దేనినైనా చేస్తారు.

120 వారు, మారని దేవుని వాక్యమును లక్ష్యపెట్టరు, అసలు అది ఎన్నడూ వ్రాయబడనట్టే ప్రవర్తిస్తారు.

చూడండి, మీరు ఇట్లనవచ్చు, "ఇప్పుడు, ఇటు చూడు, ఒకవేళ——ఒకవేళ బాప్తిస్మము..."

"నేను పరిశుద్ధాత్మను కలిగియున్నాను అంటారు!"

"మరి నీ చేతిలో ఆ చుట్ట పట్టుకొని, దానిని త్రాగుతూ కూడానా?"

"అవును, నేను పరిశుద్ధాత్మను కలిగియున్నాను! కొద్దిగా త్రాగడం తప్పని నేను అనుకోవడంలేదు. నేను ఆ విధంగా అనుకోవడంలేదు..." చూశారా?

మరియు "నేను అనుకోవడంలేదు" అనేదానిని మీరు గమనించారా? కానీ మీరు చూడండి, ఆయనయొక్క వాక్యప్రకారంగా, దేవుడు భిన్నంగా అనుకుంటాడు. చూశారా? చూడండి. వారు...మరియు వారు——వారు కేవలం దాని మీద ఉమ్మివేసినట్లే ప్రవర్తిస్తారు. అది ఖచ్చితంగా నిజము.

121 దావీదు తన సింహాసనము నుండి తరిమివేయబడుతున్నప్పుడు, ఆ సమయంలో అక్కడికి వచ్చిన, ఈ కుంటివాడివలెనేయై యున్నది. అతడు ఒలీవ కొండను ఎక్కుచున్నాడు, బయటకు వెళ్ళి, అతడు పైకి వెళ్తుండగా, వెనుకకు చూస్తూ ఏడుస్తూ ఉన్నాడు. మరియు ఇతడు అక్కడికి వెళ్ళి మరియు అతని మీద ఉమ్మివేస్తూ ఉన్నాడు. మరియు ఆ కావలివాడు ఇట్లన్నాడు, "నేను...నా రాజు మీద ఉమ్మివేసిన, ఆ కుక్క తలను ఛేదించెదనా?"

దావీదు, "అతణ్ణి వదిలేయ్" అని చెప్పాడు. చూడండి, వారు అతని మీద ఉమ్మివేశారు.

122 దాదాపు ఎనిమిది వందల సంవత్సరాల తర్వాత, వారు అతని కుమారుడైన, యేసుక్రీస్తు మీద కూడా ఉమ్మివేశారు.

మరియు ఈ రోజు వారు మరలా ఆయన మీద ఉమ్మివేశారు. అది అసలు ఏమీ కానట్టు...అగౌరవంగా, పట్టింపులేనివారిగా, వారి తలలను త్రిప్పుకొని దానినుండి దూరంగా వెళ్ళిపోతారు, మరియు మీ ముఖము ఎదుటనే నవ్వుతారు. అది ఎందుకని ఆ విధంగా ఉన్నది? వారు తర్షీషుకు వెళ్ళే ఓడలో ఉన్నారు. అది ఖచ్చితంగా నిజం.

దేవుడు పిలిచిన ఈ పిలుపుకై, మీరు దుష్టత్వమునకు వ్యతిరేకంగా కేకవేయవలసియున్నారు, పాపమునకు వ్యతిరేకంగా కేకవేయవలసియున్నారు, తప్పైన కార్యములకు వ్యతిరేకంగా కేకవేయవలసియున్నారు. ఇప్పుడు గుర్తుంచుకోండి, అది ఈ విధంగా జరుగుతుంది.

హే, మీకు తెలుసా, ఈ సమయం. మీకు తెలుసా, నేను రెండు గంటల తేడాలో ఉన్నాను. మరియు టూసాన్ లో కేవలం ఏడు గంటల పది నిమిషాలవుతున్నది, మరియు——మరియు ఒక విధంగా——ఒక విధంగా నేను ఇక్కడ అయోమయం అవుతున్నాను. హుహ్? మంచిది.

123 ఇప్పుడు గుర్తుంచుకోండి, మనము దానికి జవాబునివ్వవలసియున్నాము. గుర్తుంచుకోండి, క్రీస్తు మీద ఉమ్మివేసినవారు దాని నిమిత్తము జవాబునిస్తారు.

దావీదు బహిష్కరించబడిన తర్వాత తిరిగి వచ్చినప్పుడు, అతడు ఒక పారిపోయినవాడిగా ఉండి, మరియు అతడు తిరిగి వచ్చినప్పుడు, గుర్తుంచుకోండి, ఈ వ్యక్తి సాగిలపడి మరియు కనికరము కొరకు వేడుకున్నాడు. అతడు, దావీదు బయటకు వెళ్తున్నప్పుడు అతనిపై ఉమ్మివేశాడు, కానీ అతడు తిరిగి వచ్చినప్పుడు మాత్రం, కన్నీటితో అతని పాదములను కడుగడానికి కూడా సిద్ధంగా ఉన్నాడు.

మరియు ఏదో ఒక రోజు యేసును పొడిచినవారు కూడా దానిని చూస్తారు.

మరియు ఈనాడు ఆయనను పొడుస్తున్నవారు కూడా, దానిని చూస్తారు. వారు, ఏదో ఒక రోజు, అది తిరిగి వస్తుంది. గుర్తుంచుకోండి, ప్రకటన 22, ఆయన వ్రాసిన ప్రతీ మాట ప్రకారము జీవించాలని ఆయన మనల్ని కోరుతున్నాడు; ప్రతీ మాట ప్రకారము.

124 ఇప్పుడు ఆయన సన్నిధి ఇక్కడ ఉందని మనకు తెలుసు. అది నిర్ధారించబడినది. మనము దానిని కలిగియుంటున్నాము. ఈ రానున్న వారములో, అది మన మధ్యన నిర్ధారించబడటం కొనసాగుతుందని, మనము నమ్ముతున్నాము; రోగులు స్వస్థత పొందుతారు, మరియు గొప్ప కార్యములు జరుగుతూ ఉంటాయి.

మనకు ప్రఖ్యాతిగాంచిన ఆలోచన వద్దు. మనకు సత్యము కావాలి. మరియు మనము, మనము (కోరుతున్నది) దేవుడు సత్యము అని చెప్పినదానిని తప్ప మరిదేనిని కూడా——మనము ఎదుర్కోడానికి ఇష్టపడటంలేదు. అయితే, "మీ పాపము ఎల్లప్పుడూ మిమ్మల్ని పట్టుకుంటుంది అని బాగుగా ఎరిగియుండండి." అది ఇక్కడ మిమ్మలని పట్టుకోకపోతే, అది తీర్పు వద్ద మిమ్మల్ని పట్టుకుంటుంది. కాబట్టి మీరు——మీరు_ _ _ఇప్పుడు, అది ఎక్కడో ఒక దగ్గర మిమ్మల్ని పట్టుకోబోతున్నది. అవును, అయ్యా.

125 కానీ మీరు ఒక నిజమైన క్రైస్తవుడైతే, నిజంగా యోనా లాగా పిలువబడితే, దేవుడు ఇదివరకే మీ ప్రయాణ ఛార్జీలు చెల్లించేశాడు. ఎలాగైనా సరే, తర్షీషుకు వెళ్తున్న ఆ ఓడలోనుండి దిగండి. ఈ జీవము కొరకు దేవుడు మిమ్మల్ని ముందుగా నిర్ణయించాడు. అవును, అయ్యా. మీరు గనుక నిజంగా పిలువబడిన, దేవుని బిడ్డయైతే, క్రీస్తునొద్దకు రండి. ఆయనయొక్క సంపూర్ణతలోనికి రండి. మీరు ఎక్కడికి వెళ్ళడానికి ఛార్జీలు చెల్లించబడినవి? నీనెవెకు వెళ్ళడానికి చెల్లించబడినవి, తర్షీషుకు కాదు. మీరు ముందుగా నిర్ణయించబడ్డారు. మీ ఓడ_ _ _సరిగ్గా ఇప్పుడే ఆ దారిలో, ఒక ఓడ మొదలవ్వబోతున్నది. కాబట్టి చేయడానికి ఒకేఒక్కటి ఉన్నది, దానిలోకి ఎక్కడమే. మరియు మీరు దేవుని

చిత్తప్రకారం జీవించేవారైతే, ఆయనకు విరుద్ధంగా వెళ్తున్నప్పుడు మీకెప్పటికీ మనశ్శాంతి ఉండదు...

126 కొద్దిసేపటి క్రితం, నా మేనల్లుడి విషయం వలెనే ఉన్నది. ఇప్పటికి పది సంవత్సరాలుగా, అతడు అటు ఇటు పరుగులుతీశాడు. ఒక ఉదయము అతడు ఈ సంఘానికి వెళ్ళాడు, ఈ దిగువున ఉన్న ఈ క్యాథలిక్ సంఘమైయున్నది, మరియు అతడు ఎవరి గురించైతే చెప్తుంటాడో అట్టి ఎవరో ఒక హోలీ ఫాదిరిగారు దీని గురించి చెప్పినందుకు, మరియు ఇక్కడ ఇంకెవరో, మరియు ఇక్కడ ఇంకెవరో చెప్పినందుకు అతడు దీనిని తీసుకుంటాడు. చివరికి అదంతా ఏమైంది? చూశారా? ఇప్పుడు అతడు ఇంకను ఆకలిగొంటున్నాడు మరియు దప్పిగొంటున్నాడు. నేను ఇట్లు చెప్పాను, "కుమారుడా, నీ స్థానము దిగువున ఆ బలిపీఠము వద్దనైయున్నది." చూశారా?

దాని నుండి బయటకు వచ్చే దారే లేదు. దేవుడు గనుక ఒక్కసారి నీ వెంటపడితే, నీవు ఉరకడం మానేసి మరియు ఆయనతో కొనసాగడం మంచిది. ఇక అంతే.

127 గుర్తుంచుకోండి, దేవుడు! మంచిది, దేవుడు ఓడలో ఉన్నాడు. దేవుడు తుఫానులో ఉన్నాడు. దేవుడు చేపలో ఉన్నాడు. అతడు ఎటు తిరిగినా గాని, దేవుడు అక్కడ ఉన్నాడు.

చూడండి, దేవుడు అక్కడ ఉన్నాడు, మరియు అది మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటుంది. కాబట్టి మీరు ఇంకా ఎందుకని వేచియుండాలి? మనము ఈ ఉజ్జీవమును సరిగ్గా ప్రారంభించుదాము. సరిగ్గా! మీరు దేని కొరకు వేచియుంటున్నారు? ప్రభువుయొక్క రాకడ సమీపముగా ఉన్నదని, మరియు ఆయన ఒక వధువును కలిగియుండబోతున్నాడని, మరియు ఆమె సిద్ధంగా ఉన్నదని మనము నమ్ముతున్నాము. మరియు తర్షీషుకు వెళ్ళే ఎటువంటి ఓడలు మనకు వద్దు. మనము నీనెవెకు వెళ్తున్నాము. హోహ్! మనము మహిమలోనికి వెళ్తున్నాము. ఆమేన్. అది నిజము. ఎక్కడైతే దేవుడు ఆశీర్వదిస్తాడో మనం అక్కడికి వెళ్తున్నాము, మరియు మనము దానినే చేయవలసియున్నాము.

128 అలాగైతే, మనము మన హృదయములతో; మన చేతులతో మాత్రమే, కాదు గానీ, మన హృదయములను దేవుని ఎదుట ఉంచి, దేవుని సన్నిధిలో పడియుండవలసియున్నాము, ఎంతగా అంటే ఆయన తన మహిమా కిరణాలతో, మనల్ని పూర్తిగా, ఆ విధంగా, సారవంతము చేసి, మరియు ఆయనయొక్క——ఆయనయొక్క మంచితనముతో మనల్ని నింపి, మరియు మనం కలిగియున్నదానిని వాస్తవికతలోనికి, పరిపక్వము చెందించేతంగా, అక్కడ పడియుండవలసియున్నాము, చూడండి, తద్వారా, యేసుక్రీస్తు సజీవుడని మనము ఇతరులకు చూపించగలుగుటకైయున్నది. ఓ, మై! మనము దానిని నమ్మగోరుతున్నాము.

129 మరియు గుర్తుంచుకోండి, యోనా ఎక్కడికి వెళ్ళినా, దేవుడు ఆ ఓడలో ఉన్నాడు; దేవుడు ఆ తుఫానులో ఉన్నాడు; దేవుడు చేపలో ఉన్నాడు. ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము నెరవేరేవరకు ఆయన యోనాతో ఉంటూనే ఉన్నాడు. అది నిజము.

మరియు ఆయన గనుక ఎన్నడైనా మీ వెంట పడుతున్నట్లైతే, మీరు ఇక్కడ తప్పించుకోవచ్చు, మరియు అక్కడ తప్పించుకోవచ్చు, కానీ మీరు తిరిగి వచ్చి మరియు అసలు మొదటిగా ఆయన కొరకు మీరు ఏమి చేయడం ప్రారంభించారో దానిని చేసేవరకు మీరు దయనీయమైన పరిస్థితిలో ఉంటారు. చూశారా? దేవుని సన్నిధి నుండి వెళ్ళిపోయి, పారిపోవద్దు. దానిని ఎదుర్కోండి. అది సత్యమని మీరు నమ్ముతున్నట్లైతే, అప్పుడు...అది సత్యమేయైతే, అప్పుడు దాని కొరకు జీవించడానికైనా, దాని కొరకు మరణించడానికైనా, లేదా ఇంకేది చేయడానికైనా అది అర్హత కలిగియున్నది. మరియు అది సత్యమని, ఆయన ఎన్నడైనా మీకు నిర్ధారించినట్లైతే, అప్పుడు మనం దాని నుండి ఎక్కడికీ, పారిపోలేము. ఆయన సరిగ్గా అలాగే, అక్కడ ఉంటాడు. మీరు దానిని చేయలేరు.

130 ఆయన ఏర్పాటుచేసిన ప్రవక్త ద్వారా, అక్కడికి వెళ్ళి మరియు ఆ వర్తమానమును చెప్పడానికి ఆయన నియమించిన అతని ద్వారా, మరి ఇప్పుడు, ఆయన వేరొక ప్రవక్తని పంపవచ్చును కదా అన్నట్లు అది అగుపిస్తుంది, కానీ ఆయన యోనాను నియమించాడు, మరియు ఏలీయాయైనా దానిని చేసియుండేవాడు కాదు, యిర్మీయాయైనా చేసియుండేవాడు కాదు, మోషేయైనా చేసియుండేవాడు కాదు, యోనాయే నీనెవెకు వెళ్ళవలసియున్నాడు. దానిలోని విషయమంతా అదేయైయున్నది. ఆయన అతనికి ఆజ్ఞాపించి మరియు వెళ్ళమని అతనికి చెప్పాడు. మరియు ఆయన, "యోనా, అక్కడ, నీనెవెకు వెళ్ళుము," అని చెప్పినప్పుడు, యోనా తప్ప వేరెవ్వరూ దానిని చేయలేరు.

మరియు దేవుడు నీకు ఏదైనా చెప్పినప్పుడు, నీవే తప్పక దానిని చేయవలసియున్నావు; మరెవ్వరూ కాదు. చూడండి, మనము దానిని ఎదుర్కోవలసియున్నాము, మరియు, వెళ్ళి దానిని చేయవలసియున్నాము.

131 దేవుడు ఏదో కార్యమును చేస్తున్న కాలములో మనం జీవిస్తున్నామని మనం నమ్ముతున్నాము. ఇప్పుడు మనము వారి మధ్య జీవిస్తున్నామని మనము నమ్ముతున్నాము. కేవలం పరిపక్వము చెందడానికి వేచియుంటూ, సిద్ధంగా ఉన్న ఆ——ఆ సంఘానికి ఈ రాత్రి నేను ప్రసంగిస్తున్నాను అని నేను నమ్ముతున్నాను. నేను——నేను దానిని నిజంగా నా హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. అది ఎల్లప్పుడూ ఉండినట్లుగానే ఇప్పుడును ఉందని నేను చెప్పగలను.

132 ఇప్పుడు, పరిశుద్ధ యోహాను 14:12 నెరవేర్చబడవలసిన ఘడియ వచ్చిందని మనము నమ్ముతున్నాము. మనము, మాలాకి 4 నెరవేర్చబడవలసియున్నదని మనము నమ్ముతున్నాము. లూకా 17:30 నెరవేర్చబడవలసియున్నదని మనము నమ్ముతున్నాము. ఈ దినమున నెరవేర్చబడతాయని ఆయన చెప్పిన ఈ ప్రవచనములన్నిటినీ, మనము నమ్ముతున్నాము. అవి నెరవేర్చబడవలసియున్నవని మనము నమ్ముతున్నాము, మరియు అవి సరిగ్గా ఇప్పుడు నెరవేర్చబడటాన్ని మనము చూస్తున్నామని మనము నమ్ముతున్నాము. అది ఖచ్చితంగా నిజము.

133 పరుగెత్తడం ఆపివేయండి. ఆయన సన్నిధిలోనుండి బయటకు వెళ్ళకండి; కేవలం ఆయన సన్నిధిలోనికి కదిలి రండి. అది సరియైనది. మరియు దానిని చేయాలన్నదే మీ కోరిక అని నాకు తెలుసు. ఎందుకంటే, టెక్సస్ నుండి, లూసియానా నుండి, మరియు ప్రతిచోటనుండి వచ్చిన నంబర్ ప్లేట్లను నేను

చూశాను. దాని కొరకే మనము ఇక్కడ ఉన్నాము, ఆయన సన్నిధినుండి పరుగెత్తడానికి కాదు, కానీ ఆయన సన్నిధిలోనికి పరుగెత్తడానికైయున్నది.

తిరిగి రండి, ఆ ఓడలోనుండి దిగండి...[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]...ఒక యోనా లాగా ఉన్నారు, మీరు ఎటువైపు వెళ్ళాలి లేదా ఏమి చేయాలి అని ఆశ్చర్యపోతున్నట్లైతే, రండి, ఈ రాత్రి మాతో ఈ ఓడలోకి ఎక్కండి. మేము కేకవేయడానికి, తర్షీషునకు...లేదా, కేకవేయడానికి, నీనెవెకు వెళ్తున్నాము. వారు కోరినట్లైతే మేము ఆ తర్షీషు ఓడను వెళ్ళనిస్తున్నాము. మేమైతే దేవుని ఎదుట ఒక కర్తవ్యమును కలిగియున్నాము, మరది, మేము దేనికైతే బాధ్యత కలిగియున్నామో అట్టి వర్తమానమైయున్నది.

134 కాబట్టి ఈ రానున్న వారము కొరకు, మీకు తెలియజేయడానికి, ఇది కేవలం ఒక చిన్న పరిచయమైయున్నది. నేను కేక వేస్తున్నప్పుడు, సహోదరులారా, నేను ఒక వర్తమానమునకు మాత్రమే బాధ్యుడనైయున్నాను. ఇక్కడ కూర్చున్న సేవకులైన మీరు, మీ మనోభావాలను గాయపరచడానికి నేను ఇక్కడ లేను. మరియు స్త్రీ పురుషులైన మీరు, రానున్న ఈ వివాహము మరియు పరిత్యాగము విషయములో, మీరు ఈ రాత్రి దీనిని గుర్తుంచుకోవాలని నేను కోరుతున్నాను. నేను దేవునికి మాత్రమే బాధ్యుడనైయున్నానని, మీకు అర్థమవ్వడానికి, నేను ఇదంతా చెప్పాను.

మరియు పిదప, మరలా, నేను మీతో సత్యమును చెప్పడానికి, నేను మీకు బాధ్యుడనైయున్నాను. మరియు సత్యము ఏమిటో దేవుడు నాకు చెప్పినంతకాలం, సత్యము తప్ప మరిదేనిని నేను మీకు చెప్పబోవడంలేదు. మరియు అది సత్యమని నాకు తెలిసేవరకు, చూడండి, నేను దాని గురించి అసలేమియు చెప్పను, నేను దాని గురించి అసలేమియు చెప్పను. అయితే *వివాహము మరియు పరిత్యాగము* విషయంలో దేవుడు నాకు సత్యమును చూపిస్తాడని నేను నమ్ముతున్నాను, మరియు దానిని బయటకు తీసుకొనివచ్చుటకు ఆయన నాకు అనుమతిస్తాడని నేను నమ్ముతున్నాను.

135 మరియు ఈ వారం నేను తీసుకోవాలని అనుకుంటున్న ఇతర వర్తమానాలు, ఏమిటంటే, *ఈ మెల్కీసెదెకు ఎవరు? దేవుడు తన నామమును ఎక్కడ ఉంచడానికి ఎన్నుకున్నాడు?* మరియు అటువంటి కొన్ని విషయాలైయున్నవి, మరవి రానున్న వర్తమానములైయున్నవి, మరియు ప్రసవ నొప్పులు. మరియు—మరియు ఆ క్రమములో, కొన్ని విషయాలు ఉంటాయి, మరియు అదనముగా *ఒక పురుషుడు తన భార్యను ఎన్నుకొనుట* అనేది ఉంటుంది. మరియు కొన్ని సంగతులను, ఆ వర్తమానములను, నేను ఈ వారం అందించాలనుకుంటున్నాను. అయితే నేను కోరుతున్నది ఏమిటంటే సంఘము...

136 మరి, ఇక్కడ ఒక సేవకుడు ఉన్నట్లైతే; నేను ఇక్కడ లేనప్పుడు, నా సహోదరులారా...మీరు, మీలో కొందరు, తిరిగి మీ సంఘానికి వెళ్ళి, మరియు "బ్రెన్హామ్ సహోదరుడు ఫలానా మరియు ఫలానా విషయాన్ని చెప్పాడు," అని చెప్పకూడదని నేను కోరుతున్నాను.

సర్వశక్తిమంతుడైన దేవునిచేత నాకు ఇవ్వబడిన ఒక వర్తమానమునకు నేను బద్ధుడనైయున్నాను. నేను ఈ రాత్రి ఇక్కడ నిలబడియుండగా, మరియు అది సత్యమని దేవుడు ఎరిగియున్నాడు, అదేమిటంటే సరిగ్గా దిగువున ఈ నది వద్ద...

సరిగ్గా అక్కడ 1933 లో, సరిగ్గా ఇక్కడున్న ఈ స్ప్రింగ్ స్ట్రీట్ లో, ప్రభువుయొక్క దూత దిగివచ్చి మరియు ఆయన ఏమీ చేశాడో నాతో చెప్పినప్పుడు, అక్కడున్న ప్రజలు, బహుశా ఇక్కడ కూర్చొనియుండవచ్చును. మీరు గనుక ఇక్కడ క్రొత్తవారైతే, ఆ చోటుకు వెళ్ళండి. అది స్ప్రింగ్ స్ట్రీట్ మూలనైయున్నది, అక్కడ మీరు ఆ నదిని చేరుకున్నప్పుడు, మరి అది జరిగినది సరిగ్గా అక్కడేయైయున్నది. అది 1933 లో జరిగినది. అది దాదాపు, అప్పుడు, ముప్పై-రెండు సంవత్సరాల క్రితం జరిగినది. ఓ, అది ముప్పై-...ముప్పై-...ముప్పై-రెండు సంవత్సరాల క్రితమైయున్నది, ముప్పై-రెండు సంవత్సరాల క్రితమైయున్నది.

మరియు ఇప్పుడు ఆయన నేరుగా దానిని, సమస్తమును ఇక్కడికి ఏ విధంగా తెచ్చాడు కదా. మరియు వర్తమానమును తీసుకొని, మనము బయటకు వెళ్ళేవారము, మరియు రోగులు స్వస్థపరచబడటాన్ని, గ్రుడ్డివారు, అంగవైకల్యము గలవారు, మరియు కుంటివారు, అవిటివారు, మరియు అటువంటివారందరూ బాగుచేయబడటాన్ని మనము చూశాము. మరియు పిదప చనిపోయినవారు, తాము చనిపోయారని నిర్ధారించబడినట్లు మనకు తెలిసినవారు సైతం, మృతులలోనుండి లేపబడటాన్ని చూశాము. ఆ ప్రజలు మరణించి, మరియు నేరుగా తిరిగి జీవమునకు లేపబడ్డారు, మరియు ఇటువంటి సంగతులన్నీ జరిగినవి. ఒక వర్తమానము బయలువెళ్తే, సూచకక్రియలు మరియు అద్భుతములు జరుగుతుంటాయి!

137 మరియు మీరింకను మీరు దేనితో వచ్చారో అదే పాత బోధనను చూస్తున్నారా? అది దేవునియొద్ద నుండి రాలేదు. దేవుడు అసలు...

దేవుడు మీ ఏకాగ్రతను ఒక విషయము వైపునకు ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాడు.

138 మరియు పిదప యేసు బయలువెళ్ళినప్పుడు, ఆయన రోగులను స్వస్థపరచడం, మరియు గొప్ప కార్యములను మరియు అటువంటి సంగతులను చేయడం మొదలుపెట్టాడు. ఆయన, ఎల్లప్పుడు, ఆయన...యేసు వాటిని చేశాడు. మరియు మోషే మరియు యేసు, మరియు ఆ మిగతావారందరూ వాటిని చేశారు. మరియు ఆయన ఇక్కడ ఉన్నప్పుడు, ఆయన వాటిని చేశాడు.

మరియు ఈ రోజు కూడా, ఆయన అవే కార్యములను చేస్తున్నాడు. ఆయన అటువంటి ఒక కూడికను పంపించి, ఉజ్జీవములను పంపించి, మరియు భూమి మీద ఒక సమావేశమును మొదలుపెట్టినప్పుడు, మరియు ఈ గొప్ప సూచకక్రియలు మరియు అద్భుతములతో కదలాడటం మొదలుపెట్టినప్పుడు, మరి పిదప, అదే పాత బోధన రావడాన్ని, మీరు చూస్తే, అక్కడ—అక్కడ ఏదో తప్పున్నది. ఒక క్రొత్త విషయము ముందుకు వస్తున్నది! ఆ తర్వాత యేసు బయటకు వచ్చినప్పుడు, ఎప్పుడైతే...

139 "అతడు ఒక చక్కని రబ్బీ అయ్యున్నాడు." ఆయన రోగులను స్వస్థపరుస్తున్నంత కాలం, ఆయన ఏ ప్రసంగవేదిక మీదకైనా వెళ్ళి బోధించగలిగాడు. అప్పుడు, ఓ, ఆయనను పిలిపించుకోడానికి వారు ఇష్టపడ్డారు.

కానీ ఒక రోజు ఆయన కూర్చొని, మరియు "నేను నా తండ్రి ఒక్కటైయున్నాము," అని చెప్పినప్పుడు మాత్రం, సహోదరుడా, ఆ తర్వాత

ఆయన అంతగా ప్రఖ్యాతిగాంచినవాడు కాదు. ఆయన ఇట్లు చెప్పాడు, “మీరు నా శరీరమును తిని, మరియు నా రక్తమును త్రాగితేనే తప్ప, మీలో జీవము గలవారు కారు. అయితే నా శరీరమును తిని, మరియు నా రక్తమును త్రాగువాడే, నిత్యజీవము గలవాడు; మరియు అంత్యదినమున నేను వానిని లేపుదును.” అప్పుడు మాత్రం, ఆయన అంతగా ప్రఖ్యాతిగాంచినవాడు కాదు.

140 వారు ఇట్లన్నారు, “ఈ వ్యక్తి నరమాంస భక్షకుడు. ఈ వ్యక్తి బయెల్జెబూబు. ఆ విధానములోనే అతడు ఆ కార్యములను చేశాడు. ఆ విధంగానే అతడు జరుగబోయేవాటిని చెప్పగలిగాడు. అతడు వారి——వారి మనస్సులలోకి చూసి మరియు వారి ఆలోచనలను గ్రహించగలిగాడు. అతడు ఒక సోదెచెప్పువాడు.”

కానీ, అది ఏమిటి, అతడు——అతడు ఆ దినము కొరకు ప్రత్యక్షపరచబడిన దేవునియొక్క వాక్యమైయున్నాడు. మరియు ఆయన తన కర్తవ్యమునకు బద్ధుడైయున్నాడు. ఆయన ఇట్లన్నాడు, “నేను ఎల్లప్పుడూ నా తండ్రికి ఇష్టమైనదానినే చేస్తాను.” దేవా మేము కూడా అదే కార్యమును చేయడానికి మాకు సహాయము చేయుము, తండ్రికి ఇష్టమైనదానినే చేయడానికి సహాయము చేయుము.

141 మరియు మీరందరూ అర్థం చేసుకుంటారని నేను ఆశపడుతున్నాను. మీరు గనుక ఈ వర్తమానములు మరియు మొదలగు సంగతులపై నాతో ఏకీభవించనట్లైతే, మీరు గుర్తుంచుకుంటారని, కనీసం ఈ మర్యాదను కలిగియుంటారని ఆశపడుతున్నాను, అదేమిటంటే నేను ఒక బాధ్యతను కలిగియున్నాను, మరియు నేను తర్షీషుకు వెళ్ళడంలేదు. నేను నీనెవెకు వెళ్ళే మార్గములో ఉన్నాను, మరియు నేను——నేను కేక వేయాల్సియున్నది. ప్రభువు మీ అందరినీ దీవించును గాక.

ఇప్పుడు ఒక్క క్షణం మనం మన తలలు వంచుకుందాము.

142 దాదాపు తొమ్మిదిన్నర అయినది. నేను మిమ్మల్ని ఉంచాలని అనుకోవడంలేదు, కానీ సాధ్యమైతే ఈ రాత్రి, నేను దీనిని కనుగొనాలని కోరుతున్నాను. ఖచ్చితంగా క్రీస్తులో మీరు ఎక్కడ ఉండాలో అక్కడ లేనివారు ఎవరైనా ఇక్కడ ఉన్నారా, కానీ మీరు——మీరు ఆ స్థానములో ఉండగోరుతున్నారు, మరియు ఉండాలని ఆశపడుతున్నారు, మీరు ఒక్కసారి మీ చెయ్యి పైకెత్తి, “సహోదరుడా బ్రెన్హామ్, నా కొరకు ప్రార్థించు,” అని చెప్తారా? దేవుడు మిమ్మల్ని దీవించును గాక, అసలు ఆ చేతులను చూడండి. “నేను——నేను కోరుతున్నాను...సహోదరుడా బ్రెన్హామ్, దేవునికి దగ్గరవ్వడానికే, నేను ఇక్కడ ఉన్నాను.”

మరియు మీరు గనుక మీ తల ఎత్తి చూస్తే తెలుస్తుంది, నేను——నేను కూడా, నా చెయ్యిని పైకెత్తాను. దానికొరకే నేను ఇక్కడ ఉన్నాను. మీ వలెనే, నేను కూడా దాహముగొంటున్నాను.

143 అయితే, ఓ, ఈ మధ్యనే ఒక రోజు, అత్యంత గంభీరమైన సంగతి ఒకటి జరిగినది, మరియు ఏమి చేయాలో ఇప్పుడు నాకు——నాకు తెలుసు. మరియు ఆ స్పష్టమైన గ్రహింపును దేవుడు మీకు ఇస్తాడని నేను——నేను ప్రార్థిస్తాను. అది అక్కడున్నది. ఆ...మీ మనస్సులో ఒక ప్రశ్న ఉన్నట్లైతే, ఆ ప్రశ్నకు తిరిగి

జవాబునివ్వడానికి, ఎక్కడో ఒక దగ్గర ఒక జవాబు ఉండవలసియున్నది. నా ప్రార్థన ఏమిటంటే, ఈ సమయములో ఆ ప్రశ్నకు జవాబివ్వబడటాన్ని మీరు చూడటానికి దేవుడు అనుమతించాలి.

144 మీరు వ్యాధితో ఉన్నట్లైతే, దేవుడు మిమ్మల్ని స్వస్థపరచును గాక. దాదాపు ప్రతీ రాత్రి, మనము స్వస్థత కూడికలను కలిగియుండబోతున్నామని, నేను అనుకుంటున్నాను, మరియు మేము రోగుల కొరకు ప్రార్థించబోతున్నాము. మీకు సహాయము చేయడానికి మేము చేయగల ప్రతిదానిని మేము చేయబోతున్నాము, మరియు మాకు సహాయము చేయడానికి మీరు చేయగల ప్రతిదానిని మీరు చేయండి. మరియు దేవుడు మనకొక గొప్ప సమావేశమును ఇస్తాడని నమ్ముతూ, మనము కలిసి పనిచేద్దాము.

145 ఇప్పుడు, తండ్రివైన దేవా, ఇవి కొన్ని చిన్న ముక్కల-ముక్కల మాటలైయున్నవి, అయితే ఇప్పుడవి నీ చేతిలో ఉన్నాయి. ప్రభువా, అవి పలుకబడ్డాయి. నేను దానిని ఎదుర్కోవలసియుంటుంది. సరిగ్గా ఎలాగంటే... ఆ మాటలు అసలెన్నడూ మరణించలేవు; అవి ఒక రికార్డులో, భూమి చుట్టూ తిరుగుతూ మరియు తిరుగుతూ ఉన్నాయి, మరియు ఏదో ఒక రోజు నేను నేరుగా వాటిని మరలా ఎదుర్కోవలసివస్తుంది. ప్రభువా, నేను దీనిని గ్రహిస్తున్నాను, మరియు గాఢమైన యథార్థతతో నేను దీనిని చెప్తున్నాను.

146 ప్రియమైన దేవా, నీ పిల్లలైన వీరిలో, ప్రతియొక్కరి కొరకు, నేను ప్రార్థిస్తున్నాను. మరియు, ఓ దేవా, ఈ వారము గడిచిపోడానికి ముందు, ఈ రాత్రి వారి మనస్సులో, ఎంతో పెద్దదిగా ఉన్న ఆ ప్రశ్న, పరిష్కరించబడుతుందని, వారు—వారు గ్రహిస్తారని నేను నమ్ముతున్నాను. ప్రభువా, దానిని అనుగ్రహించుము.

147 తండ్రీ, ఇంకను, నిన్ను తమ రక్షకునిగా ఎరుగనివారు కొందరు, ఇక్కడున్నారు, లేదా పరిశుద్ధాత్మతో ఎన్నడూ నింపబడనివారు ఉండవచ్చును. అయితే ఇదియే ఆ రాత్రి అగునుగాక.

148 ప్రభువా, నేను ఎవరినీ పరిశుద్ధాత్మతో నింపలేను; అలాగే నేను ఎవరిని కూడా రక్షించలేను. "నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, ఏలయనగా వారు తృప్తిపరచబడుదురు," అని నీవు చెప్పినదానిని మాత్రమే నేను వారికి చెప్పగలను. మరియు దేవా, వారి హృదయములలో నీవు అటువంటి ఒక ఆకలిని కలుగజేస్తావని, నేను ప్రార్థిస్తున్నాను.

అనేకులు, ప్రభువా, వారు తప్పక ఆకలితో ఉండియుండవచ్చును; లేదంటే ఒక మూలన ఉన్న ఇటువంటి ఒక చిన్న స్థలమునకు రావడానికి, వారు మంచుగుండా మరియు ప్రతిదానిగుండా, మరియు వర్షం పడిన కొండల మీదనుండి, మరియు ఎడారులలోనుండి, ఇన్ని వందల మైళ్ళు వాహనములు నడుపుకుంటూ ఎలా వస్తారు! అప్పుడు మరలా, "శరీరము ఎక్కడ ఉన్నదో, పక్షిరాజులు అక్కడ పోగవుతాయని" నీవు చెప్పినదానిని నేను ఆలోచిస్తుంటాను. ప్రభువా, నీ దైవికమైన మన్నాతో, మమ్మల్ని పోషించుము. మాకు నిజంగా అవసరమైనదానిని మా అంతరాత్మలకు అనుగ్రహించుము. తండ్రీ, మేము నీ కొరకు దప్పిగొనుచున్నాము. మేము ఇప్పుడు నీ చేతులలో ఉన్నాము.

149 ఈమధ్యనే ఒక రోజున ఆ పైన అక్కడ పర్వతం మీదికి దిగివచ్చిన ఆ గొప్ప పరిశుద్ధాత్మ, ఇక్కడున్న ప్రతీ హృదయమును, ఆయనయొక్క మంచితనముతోను, ప్రేమతోను మరియు గ్రహింపుతోను పూర్తిగా నింపాలని నేను ప్రార్థిస్తున్నాను. తండ్రీ, గ్రహించడమనేది, అదే మాకు అవసరమైయున్నదని, మేము గుర్తిస్తున్నాము. ఎందుకంటే మేము ఏమి చేస్తున్నామో మాకు తెలియకపోతే, అప్పుడు దానిని ఎలా చేయాలో మాకెలా తెలుస్తుంది? అయితే మేము గ్రహింపును కలిగియుండవలసి యున్నాము. "ప్రవక్తయైన యిర్మియా వ్రాసినదానినిబట్టి తాను గ్రహింపును పొందుకున్నాడని" దానియేలు చెప్పినట్లుగా ఉన్నది. మరియు, తండ్రీ, పరిశుద్ధాత్మ వ్రాసినదానిని బట్టి, ఈ ఘడియలో ఆయన మాకు దానిని బయలుపరుస్తుండగా మేము గ్రహింపును పొందుకుంటున్నాము. ప్రభువా, మేము నీ కొరకు కలిగియున్న మా వాంఛలను, తీర్చుము. తండ్రీ, ప్రభువైన యేసుక్రీస్తు నామములో, నీ మహిమార్థమై, దీనమనస్సుతో మేము దీనిని అడుగుతున్నాము.

150 ఇప్పుడు మన తలలు వంచియుండగా. "ఆయన నాకు కృపను మరియు మహిమను అనుగ్రహించి, మరియు మార్గమంతట నాతో కూడ వస్తాడు," అనేదానిని మన సహోదరి వాయిస్తుండగా, ఇప్పుడు మీరు మౌనంగా ప్రార్థించుకుంటూ మరియు ఈ రాత్రి, మీకు అవసరమైనదానిని, ఆయన అనుగ్రహించాలని, పరలోకపు తండ్రిని అడగమని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

151 ప్రియమైన సహోదరుడా, ప్రియమైన సహోదరీ, మీ చేయి మీకు ఎంత సమీపముగా ఉన్నదో ఆయన మీకు అంతే సమీపముగా ఉన్నాడు. మీరు, మీరు ఇతర విషయములలో నన్ను నమ్మారు, ఈ విషయములో కూడా నన్ను నమ్మండి. మీకు అవసరమున్న దేనినైనా మీకు ఇవ్వడానికి ఆయన ఇక్కడ ఉన్నాడు.

152 ఓ, గడిచిన కొన్ని వారములు నేను మిమ్మల్ని చూడటానికి ఎంతో ఆకలితో, ఎంతో దాహముతో, ఎంతో బెంగతో ఉన్నాను. ఆ కారణముచేతనే, "బిల్లీ, మనం ఇంటికి వెళ్దాము," అని నేను చెప్పాను.

మేడా ఇట్లన్నది, "బిల్, నీవు దేనికొరకు తిరిగి అక్కడికి, ఆ చల్లని ప్రాంతానికి మరలా వెళ్ళాలనుకుంటున్నావు? అక్కడ ఎప్పుడూ నీకు గొంతు నొప్పి వస్తుంది మరియు అటువంటివన్నీ జరుగుతాయి. నీవు బయటకు వచ్చినప్పుడల్లా, తల చల్లగా అయిపోతుంది, మరియు నీ గొంతు బొంగురుపోతుంది, మరియు నీవు ఎంతో కష్టంగా మాట్లాడుతావు."

153 నేను ఇట్లన్నాను, "సరి, నాకు తెలియదు." నేను ఆమెతో చెప్పాను...నా స్నేహితుడైన చార్లీ కాక్స్, ఆ వెనుక కూర్చొనియుండటాన్ని, నేను చూస్తున్నాను. నేను ఇట్లు చెప్పాను, "ఆ ఉడుత అక్కడ ఆ చెట్టుపైకి ఎక్కింది,' అని చార్లీ చెప్పడాన్ని వినడానికి నాకు ఆతృతగా ఉంది. దానిని వినడానికి నాకు ఎంతో ఆకలిగా ఉంది." నాకు——నాకు మీ దగ్గర ఉండాలని ఉంది.

154 నా సహోదరుడు బ్యాంక్స్ చాలా అనారోగ్యం పాలయ్యాడని నాకు తెలుసు. మరియు ఈమధ్యనే ఇక్కడే, నేను అతని గురించి ఒక దర్శనమును చూశాను, మరియు అతడు వెల్లకిలా పడుకొనియున్నాడు. మరియు ఈ మధ్యనే, అతడు

మరణపు అంచువరకు వెళ్ళి వచ్చాడని నాకు తెలుసు. మీలో ఇంకా ఇతరులను నేను చూసినప్పుడు...

155 ఈ మధ్యనే ఒక రాత్రి, నేను క్రిస్టియన్ బిజినెస్‌మెన్ సమావేశమునకు వెళ్ళాను, మరి అది అంతర్జాతీయమైనది. వృద్ధ "నాన్న" షకారియన్, డీమస్ యొక్క తండ్రి, అతడు అక్కడ కూర్చొని మరియు నేను లోపలికి వచ్చేవరకు ఆ విధంగా చూస్తూనే ఉండేవాడు, పిదప అతడు నవ్వి, నా వైపు చూస్తూ చిన్నగా చెయ్యి ఊపేవాడు. అతడు అక్కడ లేడు. అతడు వెళ్ళిపోయాడు.

పిదప వారి కుమార్తె కూడా మరణించబోతున్నదని, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**తో, నేను అదే కుటుంబము దగ్గరకు వెళ్ళాల్సివచ్చినది. ఫ్లారెన్స్, నేను ఆమెను ఒక దర్శనములో చూశాను, ఆమె వెళ్ళిపోవడం చూశాను. మరియు ఆమె వెళ్ళిపోతుందని నాకు తెలుసు. మరియు నేను ఇట్లన్నాను, "ప్రార్థించండి, కేవలం ప్రార్థించండి. మీకు తెలుసు కదా...బైబిలులో ఒకసారి వెళ్ళి రాజుకు తన ఇంటిని చక్కబెట్టుకోమని చెప్పమని ఒక ప్రవక్తకు చెప్పబడినది. మరియు అతడు ప్రార్థించాడు, మరియు ఆయన అతని ప్రాణమును కాపాడి, పదిహేను సంవత్సరాల ఆయుష్షును ఇచ్చాడు." నేను ఇట్లన్నాను, "ప్రార్థించండి."

156 అయితే, మీరు చూడండి, మరియు నేను——నేను తిరిగి వచ్చాను...ఈ మధ్యనే ఒక రోజు, నేను ఇక్కడ ఒక రెస్టారెంటులో కూర్చొని, తింటూ ఉన్నాను. మరియు ఒక వ్యక్తి నా దగ్గరికి నడుచుకుంటూ వచ్చి, ఇట్లన్నాడు, "నీవు బిల్లీ బ్రెన్హామే కదా?"

నేను "అవును" అని చెప్పాను.

157 అతడు నన్ను సరిగ్గా గుర్తుపట్టలేదు ఎందుకంటే, నా తలపై వెంట్రుకలు లేని చోట నేను దీనిని పెట్టుకొనియున్నాను. ఈ కూడిక సమయంలో నాకు గొంతు నొప్పి రాకుండా ఉండడానికి, నేను ఈ చిన్న విగ్గును పెట్టుకొనియున్నాను.

అతడు నా దగ్గరికి నడుచుకుంటూ వచ్చాడు, అతడు ఇట్లన్నాడు, "బిల్లీ, నేను నిన్ను గుర్తుపట్టానని అనుకున్నా."

నేను ఇట్లన్నాను, "అవును." నేనింకా ఇట్లన్నాను, "నీవు ఎవరు?"

అతడు ఇట్లు చెప్పాడు, "నేను జాన్ వార్మన్ ను."

నేను ఇట్లు అడిగాను, "జిప్ ఎలాగున్నాడు?"

అతడు ఇట్లు చెప్పాడు, "బిల్లీ, అతడు చనిపోయాడు." అహ్!

158 నేను కోర్టు నుండి వస్తున్నాను; నా పన్నులు కట్టడానికి అక్కడికి వెళ్ళాను. కోర్టు నుండి వస్తున్నప్పుడు, మరి ఒక స్త్రీ కేకవేసి నన్ను పిలిచింది, మరియు ఆమె ఇట్లన్నది, "జాన్ మరణించాడని నీకు తెలుసా?" లేదా, మరేదో పేరు చెప్పింది. అది జాన్ కాకపోవచ్చును; ఎడ్, లేదా మరేదో అయ్యున్నది. మరియు నేను ఇట్లు చెప్పాను...నేను ఆ స్త్రీని గుర్తుపట్టలేదు. నాకు కొంచెం ఇబ్బందిగా అనిపించింది. మరియు తీరా చూస్తే ఏమిటంటే, అసలు ఆమె ఎవరో నాకు తెలియదు.

ఆమె ఇట్లన్నది, "ఆ నది ఇక్కడ ఈ ఒడ్డు మీదుగా పరవళ్ళు త్రొక్కుతున్నప్పుడు అంధకారమయమైపోయిన ఒక రాత్రి, ఆ చెస్ట్‌నట్ వీధిలో, ఇల్లులన్నీ కొట్టుకొనిపోతుండగా ఒక స్థలములోకి వెళ్ళి, ఒక స్త్రీని మరియు కొందరు

పిల్లల్ని బయటకు తీసుకురావడానికి నీవు నీ ప్రాణమును ఫణంగా పెట్టావు, నీకు గుర్తుందా?"

నేను ఇట్లాడిగాను, "ఆమె నీవేనా?"

159 ఆమె ఇట్లన్నది, "ఆ——ఆ స్త్రీని నేనే." అప్పుడామె తన బిడ్డ కోసం కేకలువేయడం మొదలుపెట్టింది; నా కథ మీకు తెలుసు. ఆమె ఇట్లన్నది, "నేను ఎవరినైతే నా బిడ్డ అని చెప్పానో, తనకు ఇప్పుడు పెళ్ళై ఒక కుటుంబము ఉన్నది." చూశారా? మరియు అక్కడ ఆమె వృద్ధురాలై తెల్లని వెంట్రుకలతో నిలబడియున్నది; మరియు ఇదిగో నేను కూడా అలాగే ఉన్నాను.

160 పని వద్ద జరిగే విధంగా, ఒకరిదాని తర్వాత ఒకరిది, మన కార్డులు అల్మిరాలోనుండి బయటకు తీయబడతాయి. మనము కూడికలు కలిగియుంటున్నప్పుడు, ఒకసారి *ఈ* ఒకరు, మరొకసారి ఆ ఒకరు వెళ్ళిపోడాన్ని నేను కనుగొంటున్నాను. ఈ దినములలో ఏదో ఒక రోజు, మనమందరము వెళ్ళిపోవాల్సిందే.

అయితే. సహోదరుడా, సహోదరి, సమావేశ స్థలము ఒకటి ఉన్నది. ఇప్పుడు మనము సరిగ్గానే ఉన్నామా లేదా అని సరిచూసుకుందాము. మీరలా చేస్తారా? దేవుని గురించి మన గ్రహింపంతటినీ, మరియు మొదలగువాటన్నిటినీ, వృధాగా పోనివ్వకండి. మనము నమ్ముదాము.

161 తండ్రీ, వారు నీ చేతుల్లో ఉన్నారు. ప్రభువా, నేను నీ చేతుల్లో ఉన్నాను. రేపు రాత్రి ప్రారంభమయ్యే రానున్న కూడికకుముందు, సమర్పణలో మాత్రమే మేము ఇప్పుడు ఇక్కడ ఉన్నాము. ప్రభువా, నీవు మాకు సహాయం చేస్తావా? మా——మా సంభాషణ నిత్యమూ నీ గురించేయై యుండును గాక! మా హృదయములు మరియు మనస్సులు నీ మీదనే నిలుపబడును గాక, మరియు నీవు మాకు పూర్ణశాంతిని అనుగ్రహిస్తావని నీవు చెప్పావు. "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనవద్దు," అని బైబిలులో కూడా వ్రాయబడియున్నది. ఓ దేవా, మాకు మా బుద్ధి వద్దు; మాకు నీ బుద్ధి కావాలి. ఓ దేవా, దానిని మాకీయుము. మరియు ఈ ప్రజలంతా ఏక మనస్సు మరియు ఏకాత్మ గలవారిగా మారునంతగా మా అంతరాత్మలలో ఉజ్జీవము కలుగును గాక. తండ్రీ, దానిని అనుగ్రహించుము. యేసుక్రీస్తు నామములో మేము ప్రార్థిస్తుండగా, ఈ సంగతులను అనుగ్రహించుము.

పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

సిల్వలోనే, సిల్వలోనే,
నా అతిశయము ఉండును గాక...

మనం చేతులు పైకెత్తుదాము.

...ఎల్లప్పుడూ;
పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

యేసూ, నన్ను సిల్వ చెంతనే ఉంచుము,

అక్కడ ఒక ప్రశస్తమైన ఊట ఉన్నది,
ఉచితమైన...(అవును, ప్రభువా, ఉచితమైనది.)...స్వస్థతా ప్రవాహము,
కల్వరి ఊటనుండి ప్రవహిస్తుంది.

సిల్వలోనే, సిల్వలోనే,
నా అతిశయము ఉండును గాక;
పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

162 [సహోదరుడు బ్రెన్హామ్ గారు సిల్వచెంతనే అనే పాటను రాగం తీస్తున్నారు—సంపా.] ఓ దేవా! పైన ఇక్కడికి వచ్చి మరియు బలిపీఠం చుట్టూ మోకరించాలని మీలో ఎవరికైనా అనిపిస్తుందా, మీరు ఇక్కడికి వచ్చి, "ప్రభువా, నేను ఉండాల్సిన చోట నేను లేను. నేను—నేను మరలా ప్రతిష్ఠించుకోవాలనుకుంటున్నాను. ప్రభువా, ఈ రాత్రి నేను దానిని చేయాలనుకుంటున్నాను" అని చెప్పగోరుతున్నారా. రావడానికి మీకు స్వాగతం. మీతో కలిసి ప్రార్థించడానికి మేము ఇక్కడ ఉంటాము.

సిల్వలోనే, సిల్వలోనే,
ఓ, నా అతిశయము ఉండును గాక;
పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

యేసూ, నన్ను సిల్వ చెంతనే ఉంచుము,
అక్కడ ఒక ప్రశస్తమైన ఊట ఉన్నది,
అందరికీ ఉచితమైన, ఒక స్వస్థతా కాలువ,
కల్వరి ఊటనుండి ప్రవహిస్తుంది.

సిల్వలోనే, సిల్వలోనే,
నా అతిశయము ఉండును గాక;
పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

163 మనం ప్రార్థించుకుందాము, ప్రతియొక్కరూ మీ స్వంత విధానములో ప్రార్థించండి. సమయాన్ని అసలు—అసలు మర్చిపోండి. ఆయన సన్నిధిలో మనం మన తలలు వంచుదాము. ఇక్కడున్న ఈ చిన్న స్త్రీ, "యేసు, నేను నిన్ను ప్రేమిస్తున్నాను!" అని కేకలు వేస్తున్నది. అనేక సంవత్సరాల క్రితం, నీవు రక్షించబడినప్పటి విషయం నీకు గుర్తుందా, అది నీకు ఎంత మాధుర్యముగా ఉందో జ్ఞాపకముందా? ఈ రాత్రి కూడా ఆయన సరిగ్గా అంతే మాధుర్యముగా ఉన్నాడు. మనం ప్రార్థించుకుందాము, ఇప్పుడు ప్రతియొక్కరము తమ స్వంత విధానములో ప్రార్థించుకుందాము. మనమందరము దేవునికి మనల్ని మనము ప్రతిష్టించుకుందాము, మనల్ని మనము ప్రభువుకు సమర్పించుకుందాము.

164 ప్రియమైన ప్రభువైన యేసు...[టేపులో ఖాళీ ఉన్నది—సంపా.]

నా ఆదరణయొక్క ప్రవాహమా,
నాకు జీవము కంటే ఎక్కువైనవాడా,

నీవు తప్ప భూమి మీద నాకు ఎవరున్నారు?
లేదా పరలోకములో నీవు గాక ఎవరున్నారు?

ప్రియమైన దేవా, ఇప్పుడు నీ కృపా కనికరములు ప్రతి ఒక్కరిపై కుమ్మరించబడాలని మేము ప్రార్థిస్తున్నాము, ప్రభువా. మేమిక్కడ బలిపీఠము యొద్ద చేరియున్నాము. అనేకులు రాలేకయున్నారు; వారు కూర్చున్న స్థలాలలో నీవు వారిని కలుస్తావు. ప్రభువా మేమేది అర్పించినప్పటికినీ, స్వీకరించడానికి నీవు సిద్ధంగా ఉన్నావు. మేము మా సమయమును నీకు సమర్పించినట్లైతే, నీవు దానిని స్వీకరిస్తావు; తలాంతును సమర్పించినట్లైతే, నీవు దానిని స్వీకరిస్తావు. కానీ, ప్రభువైన దేవా, ఈ రాత్రి మేము దానిని దాటిపోతున్నాము. మేము ఏమైయున్నామో దానంతటినీ నీకు సమర్పిస్తున్నాము. నేను ఏమైయున్నానో అదంతా, నేను ఏమైయుంటాను అని ఆశిస్తున్నానో అదంతా, ప్రభువా, నీలోనే ఉన్నది. ప్రభువా, మా ఈ ప్రార్థనలను, నీవు నీ హృదయములోనికి తీసుకుంటావని, మరియు మా జీవితములు మార్చబడులాగున, పరిశుద్ధాత్మయొక్క లోతైన అనుభవాన్ని మాకు ఇస్తావని మేము ప్రార్థిస్తున్నాము. ఏలయనగా, మేము ఇప్పుడు అంతమునకు సమీపముగా ఉన్నామని మేము గ్రహిస్తున్నాము. ఇంకెంతో కాలము ఉండజాలదు. మరియు దినదినము, చిన్నవారు మరియు పెద్దవారు, మా ప్రియులు ఒకరివెంట ఒకరు రాలిపోవడాన్ని మేము చూస్తుండగా, త్వరలో మా తలుపును కూడా అది తట్టుతుందని మేము ఎరిగియున్నాము. మరియు ప్రభువా, ఈ రాత్రి, మేము సరియైన మానసిక స్థితిలో ఇక్కడ కూర్చొనియున్నా లేదా, ఇక్కడ మోకరించినా, ఇక్కడ నిలబడియున్నా, లేక ఏ విధంగా ఉన్నా, ప్రభువైన దేవా, మమ్మల్ని స్వీకరించుము.

165 ప్రభువా, నన్ను తీసుకొనుము. నేను ఏమియు కాను, అయితే ప్రభువా, నేను ఏమైయున్నా గాని, నా నుండి నీవు ఏదైనా ఉపయోగము పొందుకోగలిగితే, నన్ను నేను నీకు ప్రతిష్ఠించుకుంటున్నాను.

166 ప్రియమైన దేవా, నేను వీరిలో ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థిస్తున్నాను. ఆవలిన ఆరిజోనా పర్వతాలలో నేను నిలబడి ఎవరి కోసమైతే పరితపించానో అట్టి ఈ ప్రియమైన ప్రజలు, మరి ఈ రాత్రి, వారు మాతో కలిసి బలిపీఠము చుట్టూ మోకరించి ప్రార్థిస్తూ, తమ జీవితాలను సమర్పించుకుంటున్నారు. తండ్రీ, మా స్వంత ప్రాణముల కంటే ఎక్కువగా, మేము నిన్ను ప్రేమిస్తున్నాము. మా కుటుంబములకంటే ఎక్కువగా మేము నిన్ను ప్రేమిస్తున్నాము. భార్య, పిల్లలు, తండ్రి, తల్లి, సహోదరి, సహోదరుడు, భర్త, భార్య కంటే ఎక్కువగా మేము నిన్ను ప్రేమిస్తున్నాము. ప్రభువైన యేసూ, మేము నిన్ను ప్రేమిస్తున్నాము. ప్రభువా, దానిని మా హృదయాలలో ఎంతో వాస్తవముగా చేయుము. ప్రభువా, ఈ వారం, ఆనందతైలాన్ని మా అంతరాత్మలలోకి కుమ్మరించుము. వాక్యమనే నీటి ద్వారా, మాకు సత్యమును విభజిస్తూ, మాకు వాక్యపు ఉదక స్నానమును దయచేయుము.

167 ప్రభువా, ఈ రాత్రి, ఇక్కడున్న అనేకులు, మరియు ఉండబోతున్న అనేకులు, ప్రాముఖ్యమైన ఈ అంశములపై అయోమయ స్థితిలో ఉంటారు. ఓ దేవా, దేవుని ఇంటిలో ఆ ఊటను తెరువుము, అది——అది మమ్మల్ని కడగడము కొరకైయున్నది. దేవా, నీవు నీ రక్తములో మమ్మల్ని కడిగి శుద్ధులుగా చేసి, మరియు మమ్మల్ని నూతన సృష్టిగా చేస్తావని, నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తును గూర్చిన

దైవిక ప్రత్యక్షతలో సత్య వాక్యమును తీసుకొనివచ్చుటకు మాకు కృపను మరియు శక్తిని అనుగ్రహించుము.

ప్రభువా, ఆయన మా ఎదుట ప్రత్యక్షమగును గాక. ఆయన వచ్చి, మా రోగముల నుండి మమ్మల్ని స్వస్థపరచి, మా పాపములను క్షమించును గాక, ఆకలితో ఉన్న మా హృదయములను గొప్ప ఆనందముతో కూడిన మంచి సంగతులతో నింపును గాక, సువార్త మా జీవితములలో ప్రత్యక్షపరచబడును గాక.

ప్రతీ సంఘకాపరిని, ప్రతీ గాయక బృందపు నాయకుణ్ణి, ప్రతి సండేస్కూలు ఉపాధ్యాయుణ్ణి దీవించుము. ప్రభువా, మా అందరినీ కలిపి ఆశీర్వదించుము, ఏలయనగా మేము నిజముగా నిన్ను ప్రేమిస్తున్నాము. మరియు ప్రభువా, ఇప్పుడు ఈ ప్రతిష్టలో, మేము నీ వారమైయున్నాము. యేసుక్రీస్తు నామములో, ఇప్పుడు నీ స్వంత చిత్తానుసారముగా మమ్మల్ని వాడుకొనుము.

నా విశ్వాసము నీ వైపు చూస్తున్నది,
ఓ కల్వరి గొఱ్ఱెపిల్లా,
ఓ దైవిక రక్షకుడా;
నేను ప్రార్థిస్తుండగా ఇప్పుడు నా మనవి ఆలకించుము,
నా పాపమంతటినీ తీసివేయుము,
ఓ నన్ను ఈ దినము నుండి
సంపూర్ణముగా నీవానిగా ఉండనిమ్ము!

మీరు దానిని ప్రేమిస్తున్నారా? మరలా మనము పాడుదాము.

జీవితపు చీకటి చిక్కు దారిన నేను నడుస్తుండగా,
నా చుట్టూ విచారము విస్తరించగా,
ఓ, నీవే నాకు మార్గదర్శివైయుండుము;
చీకటి వెలుగుగా మార్చుము,
దుఃఖపు కన్నీళ్ళను తుడిచివేయుము,
మరియు నీ వద్దనుండి
నన్ను ఎన్నడూ తొలగిపోనీయకుము.

అది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుందా? ఆ పాత పాటలను పాడటానికి ఎంతమంది ఇష్టపడుతున్నారు? నేను వాటిని ఎంతగానో ప్రేమిస్తున్నాను. మీరు ప్రేమించడంలేదా?

ఓ, మనము సీయోనుకు వెళ్ళుచున్నాము,
అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను వైపు పైకి సాగిపోతున్నాము,
ఆ చక్కని దేవుని పట్టణము.

ఓ, మనము సీయోనుకు వెళ్ళుచున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను వైపు పైకి సాగిపోతున్నాము,
ఆ చక్కని దేవుని పట్టణము.

రండి, ప్రభువును ప్రేమించేవారలారా,
మరియు మన ఆనందాలను తెలియజేయబడనీయండి,

మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
మరియు ఆ విధముగా సింహాసనమును చుట్టుముట్టండి,
మరియు ఆ విధంగా చుట్టుముట్టండి...

ఇప్పుడు, మనము దానిని పాడుచుండగా మనము లేచి నిలబడదాము. ఒకరితో ఒకరు కరచాలనము చేయండి.

...సీయోనుకు వెళ్ళుచున్నాము,

సహోదరీ, నీవు దీవించబడుదువు గాక! సహోదరీ, దేవుడు నిన్ను దీవించును! సహోదరుడా, ప్రభువు నిన్ను దీవించును గాక! సహోదరీ, ప్రభువు నిన్ను దీవించును!

ఆ చక్కని దేవుని పట్టణము.

ఇప్పుడు దేవునికి మన చేతులను ఎత్తుదాము.

ఓ, మనము సీయోనుకు వెళ్ళుచున్నాము,
అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను వైపు పైకి సాగిపోతున్నాము,
ఆ చక్కని దేవుని పట్టణము.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను వైపు పైకి సాగిపోతున్నాము,
ఆ చక్కని దేవుని పట్టణము.

అది మీకు అద్భుతమైన అనుభూతిని కలిగించదా? మై, మై! ఓ, మన చేతులను పైకెత్తి, మరియు మన స్వంత విధానంలో ఆయనను స్తుతించుదాము.

168 ప్రభువైన యేసూ, షారోను రోజా, లోయలోని పద్మమా, ప్రకాశమానమైన వేకువ నక్షత్రమా, నీవు నా అంతరాత్మకు పదివేలలో అతిసుందరుడవు. నీవే నా ఆదరణ ప్రవాహము, నా ప్రాణముకంటే ఎక్కువైనవాడవు! మేము నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నామో! ఓ ప్రభువా, మా మాటలు వినుము. మేము నీకు ఎంతగానో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము! ఓ! [టేపులో ఖాళీ ఉన్నది—సంపా.] మేము నిన్ను ఎంతగా స్తుతిస్తున్నామో! మా ప్రశస్తమైన ప్రభువా మరియు మా రక్షకా, వీరిని ఆశీర్వదించండి! ప్రభువా, ఈ సంగతులను అనుగ్రహించండి. దానిని అనుగ్రహించండి...?...

...సిలువ వద్ద,
నా అతిశయము ఉండును గాక;
పరవశించిన నా అంతరాత్మ
ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

169 ఏదో ఒక విధంగా, నాకు ఏమనిపిస్తుందంటే...మన మార్గంలో ముందు మన కొరకు ఏదో వేచియున్నది. ఇప్పుడు, కేవలం గుర్తుంచుకోండి, నేను ప్రవచిస్తున్నానని నేను నమ్ముతున్నాను. గొప్ప ఆనందము ముందు వేచియున్నది. దానిని నమ్మండి. అది నిజము. దుఃఖముతో నిండిన అనేక హృదయములు...

గొప్ప మర్మములు తేటపరచబడతాయి, మరియు దుఃఖముతో ఉన్న ప్రజలు సంతోషిస్తారు.

> సిలువ వద్ద, సిలువలో,
> నా అతిశయము ఉండును గాక;
> పరవశించిన నా అంతరాత్మ
> ఆ నదికి ఆవల విశ్రాంతినొందే వరకు అక్కడే ఉండును గాక.

170 పూర్వకాలపు యోహాను వలె ఉన్నది, అతడు బోధించలేనంత వృద్ధుడైనప్పుడు, వారు నాకిట్లు చెప్పారు, అతడు కేవలం కూర్చోని మరియు, తన శక్తియంతటితో, “చిన్న పిల్లలారా, ఒకరినొకరు ప్రేమించుకొనుడి!” అని అరిచేవాడు. ఒకరినొకరు ప్రేమించుకొనుడి. మీ మధ్య దేనినీ రానీయకండి, చూడండి. అన్నిటినీ, ప్రతిదానిని దూరంగా ఉంచండి...అవును, అది ఏమైనా గాని, దానిని ఎదుర్కోండి. మనము నీనెవెకు వెళ్ళే మార్గములో ఉన్నాము. చూశారా? తర్షీషుకు వెళ్ళే ఆ పాత ఓడలో ఎక్కకండి, అది మిమ్మల్ని సహవాసములో నుండి బయటకు తీసివేస్తుంది. మనము దేవుని ఆశీర్వాదములనే ప్రవాహములో నేరుగా ముందుకు కొనసాగుదాము. మనము దానిని పొందుకోబోతున్నామని నేను నమ్ముతున్నాను. మన తండ్రిని నేను నమ్ముతున్నాను.

171 సహోదరీ, ఇప్పుడు మంచిగా ఉందా? మంచిది. పిల్లలు ఆ విధంగా జన్మించడాన్ని చూడటానికే నేను ఇష్టపడతాను, ఆ విధంగా రావడాన్ని చూడగోరుతాను.

అనేక సంవత్సరాల క్రితం, ఈ నేల మీదనే, సరిగ్గా ఈ నేల మీదనే, ఎన్ని వేలమంది దేవుని రాజ్యములోనికి జన్మించారో నేను గుర్తుచేసుకోగలను. ఒక సంఘమును కట్టడానికి, మన జేబులో ఎనభై సెంట్లతో ఇక్కడ నిలబడియుండగా, మనకప్పుడు అసలు ఏమి తెలుసు! ఓ, అయితే, “యెహోవానైన నేను దానిని నాటితిని; దివారాత్రము నేను దానికి నీరు పెట్టెదను” అని ఆయన చెప్పాడు. మరియు ఆయన దానిని చేశాడు. ఆయన దానిని చేశాడు.

దేవుడు మిమ్మల్ని దీవించును గాక. ఇప్పుడు మీరు మీ తలలు వంచినప్పుడు...

172 ఇప్పుడు, రేపు రాత్రి, గుర్తుంచుకోండి, కూడికలు ఇక్కడ పాఠశాల ఆడిటోరియం వద్ద నిర్వహించబడతాయి. మరియు ఒకవేళ...క్రొత్తవారు వస్తుంటారు గనుక, అక్కడికి ఎలా రావాలో ప్రజలకు తెలియజేయడానికి, ఆ సమాచారమును ఇక్కడ అతికించమని ఎవరికైనా చెప్తాము.

173 మీరు ఆయనను ప్రేమిస్తున్నారా, “ఆమేన్,” అని చెప్పండి. [సంఘము, “ఆమేన్” అని చెప్తున్నది.—సంపా.] ఓ, ఆయన అద్భుతమైనవాడు కాడా?

174 నేను ఇక్కడ ఒడ్డున నిలబడి, మరియు ఆ పాత పాటను పాడుతూ ఉన్నాను:

> నేను యోర్దాను తీరమున నిలబడ్డాను,

అది జరిగి, ముప్పై సంవత్సరాలు అయ్యిందనుకుంటా, ముప్పై-మూడు, ముప్పై-మూడు సంవత్సరాల క్రితమైయున్నది.

మరియు ఆశతో నిండిన నేత్రములతో చూస్తున్నాను,
కనాను అనే అందమైన సంతోషకరమైన దేశము వైపు
చూస్తున్నాను,
అక్కడే నా స్వాస్థ్యము ఉన్నది.

మరియు, ఆ సాయంత్రం నేను బాప్తిస్మమిచ్చిన అనేకులు, ఇప్పుడు అక్కడ ఉన్నారు. వారు అక్కడ నిలబడి, మరియు ఆకాశములనుండి ఆ ఉదయ నక్షత్రము దిగి వచ్చి, ఆ విధంగా గుండ్రముగా తిరుగుతూ, ఇట్లు చెప్పడాన్ని ప్రత్యక్షంగా చూశారు, "క్రీస్తుయొక్క మొదటి రాకడను తీసుకురావడానికి, పరిచయము చేయడానికి బాప్తిస్మమిచ్చు యోహాను పంపబడినట్లుగా, నీ వర్తమానము రెండవ రాకడను పరిచయం చేస్తుంది." దానిని ఎలా అర్థం చేసుకోవాలి? అయితే, దేవుని మాటలన్నీ సత్యమైయున్నవి, దేవుని మాటలన్నీ సత్యము. మనము ఆ గొప్ప రాజు యొక్క సన్నిధిలో జీవిస్తున్నాము. దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

175 మనము మన తలలు వంచుకొనుచుండగా, మన ప్రశస్త సంఘకాపరియైన, సహోదరుడు నెవిల్ వచ్చి, ప్రార్థనతో మనల్ని పంపవలసిందిగా నేను కోరుతున్నాను.

సహోదరుడా నెవిల్, దేవుడు నిన్ను దీవించును గాక.

65-0217 ప్రభువు సన్నిధిలో నుండి పారిపోతున్న ఒక మనిషి
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org